నవతెలంగాణ 1
వరంగల్
శనివారం | సెప్టెంబర్ 16, 2023 | www.navatelangana.com

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. శుక్రవారం బల్దియా పరిధి 30వ డివిజన్ ఏసియన్ మాల్ ప్రాంతంలోని సాయికాలనీలో, 49వ డి విజన్ ప్రాంతంలోని ఎఫ్‌సీఐకాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో బిల్లుల చెల్లింపు కోసం పరిశీలించారు. ఈ సందర్భంగా బంధంచెరువులో గణేష్ నిమజ్జన పనులకు సంబంధించిన అంచనాలు వెంటనే పూర్తి చేయాలని, ఎఫ్‌సీఐ కాలనీ పార్క్‌లోని వాకింగ్ ట్రాక్ ను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటు లోకి తేవాలని డీఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ సంతోష్‌బాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

గోవా గవర్నర్‌ను కలిసిన పీఐబీ ప్రెస్ బృందం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గోవా గవర్నర్ పీఎస్ శ్రీధరన్‌పిళ్లైని మర్యాదపూర్వకంగా పీఐబీ ప్రెస్ బృందం కలిశారు. హైదరాబాద్‌లోని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ప్రాంతీయ కార్యాలయం తలపెట్టిన ప్రెస్‌టూర్ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఎనిమిది మంది జర్నలిస్టుల బృందం ముంబై, గోవాలో పర్యటించింది. శుక్రవారం ఉదయం గోవా రాజ్ భవన్‌లో గవర్నర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రెస్ బృందంతో గవర్నర్ పలు అంశాలపై సూచనలు చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఐబి అధికారులు డా మానస్ కృష్ణ కాంత్, శ్రీశివచరణ్ రెడ్డి తో పాటు వరంగల్ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రోజనాల శ్రీనివాస్ గవర్నర్‌ను కలిసిన బృందంలో ఉన్నారు.



మట్టి వినాయకులను పూజించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

పర్యావరణాన్ని పరిరక్షణకు మట్టివినాయకులను పూజించాలని వరంగల్ జి ల్లా కలెక్టర్ ప్రావిణ్య పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ కలెక్టర్ కార్యాలయ ముందుభాగంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణప తి విగ్రహాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) అశ్విని తానాజీ వాకాడే, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ రిజ్వాన్‌బాషా షేక్‌తో కలిసి కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఇకో ఫ్రెండ్లీ-ఎంప్లాయిమెంట్ ఫ్రెండ్లీ అనే నానుడితో మట్టివిగ్రహాలతో ప్రజలు గణపతి పూజలు చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వపరంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రజలలో మంచి స్పందన లభి స్తుందని చెప్పారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు 2వేల మట్టివిగ్రహాలు సరఫరా చేశామని, స్లమ్ ఏరియాలో కూడా ప్రజలకు మట్టివిగ్రహాలు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలతో పర్యావరణానికి హాని కలు గుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను వినియోగించాలని తెలి పారు. జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ... పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో జీడబ్ల్యుఎంసీ కార్యాలయానికి 5,000 మట్టి విగ్ర హాలు సరఫరా చేశారని, ఈ విగ్రహాలను పేదవారికి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. చెరువుల్లో మట్టి వినాయకుడిని నిమజ్జనం వల్ల నీటి కాలుష్యం నియంత్రించడమే కాకుండా చెరువులలో మట్టి శాతం పెరుగు తుందని చెప్పారు.







స్ఫూర్తిదాయకం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

నాటి ఉద్యమ స్ఫూర్తితో సమస్యలపై ఉద్యమించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్

నవతెలంగాణ-మట్టెవాడ

నైజాం రజాకార్ల ఏలుబడిలో భూస్వాములు, దొరలు, తెలంగాణ ప్రజలను దోచుకుతింటున్న క్రమంలో బానిస సంకెళ్లను తెంచుకొనేలా భూమికోసం, భుక్తి కోసం, దోపిడీ విముక్తి కోసం కమ్యూనిస్టులతో కలిసి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలను నిర్వహించాయని, అదే స్ఫూర్తితో నేడు హక్కుల కోసం పోరాడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్ పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ 29వ డివిజన్ రఘునాథకాలనీ కూడలిలో జిల్లాకమిటీ సభ్యులు ఆరూరికుమార్ అధ్యక్షతన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రజా నాట్యమండలి కళాకారులతో నాటి తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర తెలిపే 'వీరతెలంగాణ' నాటిక ఆకట్టుకు న్నాయి. ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య జిల్లా కార్యదర్శి వర్గసభ్యులతో కలిసి జగదీష్ పాల్గొని సాయుధ పోరాట యోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జగదీష్ మాట్లాడుతూ... 1945-1951 వరకు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కొనసాగిందని 4వేల మంది అమరులయ్యారని అన్నారు. ఈ పోరాటం ద్వారా తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూములను సాధిం చుకొని భూమి లేని పేదలందరికీ పంపిణీ చేశారని అన్నారు. 4వేల గ్రామాల్లో ఈ పోరాటాలు ఉవ్వెత్తున కొన సాగాయని అన్నారు. నాటి పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. కానీ, నేడు కొన్ని పార్టీలు తామంటే తామే వారసులమని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఆ పోరాటంలో మొదటి అమరుడు దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ అని, ఆంధ్ర మహాసభ ద్వారా పోరాటం నిర్వహించారన్నారు. ఆపోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని పో రాటాలు నిర్వహించి బూర్జువపార్టీల విధానాలను ఎండగట్టాలన్నారు. హక్కుల కోసం మరోసారి దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ నాడు బ్రిటీషర్లు, నిజాం, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేశారని, దాని ఫలితంగానే హైదరాబాద్ సం స్థానం భారతదేశంలో విలీనం అయ్యిందని అన్నారు. కులమతాలతో సంబంధం లేకుండా జరిగిన చారిత్రక తెలంగాణ రైతాంగసాయుధ పోరాట చరిత్రను కూడా ము స్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం బీజేపీ చేస్తుందని అన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, విభజన రాజకీయాలు చేస్తున్నాదని విమర్శించారు. కానీ ఢిల్లీలో జరుగుతున్న జీ 20 అంత ర్జాతీయ సదస్సులో 'విద్వేషాలు వద్దు' అనే తీర్మానాన్ని ప్రధాని మోడీ ప్రవేశపెట్టి, అమోదించుకున్నారని ఎద్దేవా చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సింగారపు బాబు, నళికంటి రత్నమాల ముక్కెర రామస్వామి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి దుర్గ య్య, దౌలత్‌రవి, అనీల్, రామన్నపేట ఏరియా కమిటీ సభ్యులు కోల్లోజు రమేష్, బి.గాలయ్య, దామర శ్రీనివా స్, కందుకూరు రమేష్, రంగరాజు, విజయ, బి.సం గీత, చెవుల శ్రీనివాస్, శ్రీనివాసచారి, వీరస్వామి, విజ య్ కుమా ర్, సింగారపు సుమన్, దరిపెల్లి కుమార్, కిరణ్, ఓడప ల్లి రవీందర్, సూరం కుమార్,పి.శివ హేమలత, మల్లీ శ్వరి, రేష్మ, హరీష్, శ్రీనివాస్, అనిల్, దుప్పటి బాబు పాల్గొన్నారు.

అభద్రతతో 'కొండా' దంపతులు

అనుచరుల్లో అయోమయం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీలో చక్రం తిప్పిన 'కొండా' దంపతులు నేడు ఒంటరయ్యారు. గతంలో పలుమార్లు 4-5 నియోజకవర్గాల్లో మా ప్రభావం ఉంటుందని, 3 నియోజకవర్గాల్లో పార్టీ టికెట్ కావాలని అడిగిన దంపతులు నేడు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్ దక్కుతుందా..? లేదా..? అన్న అయోమయంలో ఉన్నారు. తాజాగా హన్మకొండలో జరిగిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో మాజీ మంత్రి కొండా సురేఖనే వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మా కంటే బలమైన అభ్యర్థి ఎవరున్నారని ప్రశ్నిస్తూనే, ఒకవేళ టికెట్ ఇస్తే ఇవ్వండి.. లేదంటే ఇవ్వమని చెప్పండి.. ఎవరెవరో తామే అభ్యర్థులమని ప్రకటించుకుంటున్నారని చేసిన వ్యాఖ్యలు పార్టీలో చర్చనీయాంశంగా మారాయి. ఒకప్పుడు పరకాల, భూపాలపల్లి, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో పార్టీ టికెట్ అడిగిన 'కొండా' దంపతులు నేడు వరంగల్ తూర్పును దక్కించుకోవడం కూడా కష్టంగా కనిపిస్తోందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా గీసుగొండ ఎంపీపీగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన కొండా సురేఖ వైఎస్‌ఆర్ మంత్రివర్గంలో మంత్రిగా వ్యవహరించారు. సురేఖ భర్త కొండా మురళీధర్‌రావు స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు జిల్లాలో తిరుగులేని ఆధిపత్యం చెలాయించారు. వైఎస్ మరణానంతరం వారి రాజకీయ జీవితం అనేక మలుపులు తిరిగింది. వైఎస్ మంత్రివర్గంలో మంత్రిగా వున్న కొండా సురేఖ వైఎస్ మరణానంతరం పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి ఉపఎన్నికలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీ చేసింది. ఈ ఉపఎన్నికలో నాటి టీఆర్‌ఎస్ అభ్యర్థి మొలుగూరి భిక్షపతి చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం మళ్లీఅసెంబ్లీ ఎన్నికల ముందు టీఆర్‌ఎస్‌లో చేరి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి బస్వరాజ్ సారయ్యను ఓడించారు. మంత్రి పదవిని ఆశించి భంగపడ్డారు. నాటి నుండి టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకత్వానికి, 'కొండా' దంపతుల మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. మళ్లీ అ సెంబ్లీ ఎన్నికలు వచ్చేనాటికి 'కొండా' దంపతులు తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. తిరిగి పరకాల నియోజకవర్గంలోకాంగ్రెస్ అభ్యర్థిగా కొండా సురేఖ పోటీ చేసి టీఆర్‌ఎస్ అభ్యర్థి చల్లాధర్మారెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. నాటి నుండి 'కొండా' దంపతులు వరంగల్ తూర్పు నుండే పోటీ చేస్తామని ప్రకటించారు. అలాగే టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షం లోనే కొండా సురేఖ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ వ్యాఖ్యలపై రేవంత్‌రెడ్డి బహిరంగంగా స్పందించలేదు. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను కొండా సురేఖతోపాటు వరంగల్ డిసిసి అధ్యక్షులు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ ఆశిస్తు న్నారు. వీరిద్దరితో పాటు ముస్లింమైనార్టీ నాయకులు అజ్మతుల్లా హుస్సేనీ, మరో ఎన్‌ఆర్‌ఐ పార్టీ టికెట్‌నాశిస్తున్నారు. ఎవరికివారే పార్టీ టికెట్ నాదేనంటూ ప్రచారం చేసుకోవడంపై రేవంత్‌రెడ్డి సమక్షంలోనే కొండా సురేఖ స్పందించడం గమనార్హం. ఇదిలా వుంటే ప్రధానంగా కొండా సురేఖ, ఎర్ర బెల్లి స్వర్ణ మధ్య ఇటీ వల తీవ్ర విభేధాలు ప్రారంభమయ్యాయి. వరంగల్ డిసిసి అధ్యక్షురాలిగా ఎర్ర బెల్లి స్వర్ణ నియమితురాలు కావడం 'కొండా' వర్గం జీర్ణించు కోలేకపోతుంది. వరంగల్ డిసిసి అధ్యక్ష పదవిని తన అను చరుడికి ఇప్పించుకో వడానికి 'కొండా' దంపతులు తీవ్రంగా ప్రయత్నించారు. ఇదే క్రమంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన అనుచరుడికి ఇప్పించుకోవడానికి గట్టి ప్రయత్నం చేశారు. వీరిద్దరి మధ్య మూడో నేతగా ఎర్రబెల్లి స్వర్ణ డిసిసి అధ్యక్షురాలైంది. 'ఎర్రబెల్లి' గతంలో వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయింది.



అభద్రత ఎందుకు ..?

టీఆర్‌ఎస్ నుండి 'కొండా' దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరడం, పరకాలలో పోటీ చేసి ఓడిపోయిన అనంతరం వీరు వరంగల్ తూర్పు నియోజకవర్గంపై దృష్టి సారించారు. గ్రేటర్‌వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలోని ఏ ఒక్క డివిజన్‌లోనూ 'కొండా' దంపతులు పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రచారం చేయలేదు. ఎవరికి కనీసం ఆర్థిక సాయం చేయలేదు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచినా మళ్లీ టిఆర్‌ఎస్‌లో చేరుతారని బహిరంగంగానే దంపతులు వ్యాఖ్యానించడం గమనార్హం. దీంతో ద్వితీయశ్రేణి నాయకత్వంలో 'కొండా' దంపతుల మీదనున్న నమ్మకం సడలింది. ఈ క్రమంలో గతంలో వారికున్న పరపతి తగ్గుతూ వచ్చింది. తాజాగా కొండా సురేఖ అలాంటి వ్యాఖ్యలు చేసిందంటే పార్టీ శ్రేణులు వారి వెనుక రావడానికి సుముఖంగా లేరు.

'ప్రదీప్' కసరత్తు..

ఇదిలావుంటే తూర్పు నియోజకవర్గంలో గతంలో బీఆర్‌ఎస్‌లో వుండి బిజెపిలో చేరిన ఎర్రబెల్లి ప్రదీప్‌రావు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడానికి తీవ్రంగా కృషి చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎర్రబెల్లి ప్రదీప్‌రావును రంగంలోకి దించి బిఆర్‌ఎస్‌ను ఓడించాలని టిపిసిసి నాయకత్వం సైతం ప్రయత్నిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చసాగుతుంది. ఈ క్రమంలో 'కొండా'ను మళ్లీ పరకాల బరిలో దింపాలని భావిస్తున్నట్లు సమాచారం. 'కొండా'కు తూర్పు కంటే పరకాల నియోజకవర్గమే సేఫ్ అని, పరకాలలో కాంగ్రెస్ పార్టీకి గట్టి అభ్యర్థి కొరవడడం కూడా ఇందుకు కారణమని తెలుస్తుంది. ఏదేమైనా ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో కొండా సురేఖ తాజాగా చేసిన వ్యాఖ్యలతో తూర్పు బరిలోకి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు కాంగ్రెస్ అభ్యర్థిగా దిగుతారని బలమైన వాదనలు వినిపిస్తున్నాయి.

భూ ఆక్రమణదారుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి : సీపీఎం

నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా రైతుబంధు, ప్రభుత్వపథకాలను అనుభవిస్తున్న బొబ్బాల యాదవ్‌రెడ్డిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఎం జిల్లాకార్యవర్గ సభ్యులు భూక్య సమ్మయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నెక్కొండ తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు సమ్మయ్య హాజరై లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి గృహ అవసరాలకు నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే వారిని బనాయించి గుడిసెలను తొలగించి వారిని అక్రమ కేసులపాలు చేసిన బొబ్బాల యాదవరెడ్డిపై ఎస్సీ, ఎస్టీఅట్రాసిటీ యాక్ట్ నమోదు చేయాలన్నారు. ఇటీవల పేదలకు నివాసన స్థలాల కోసం పోరాటం చేస్తున్న హరిజన, గిరిజనులపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమైన చర్యని, వెంటనే బొబ్బల యాదవరెడ్డి పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడంతో పాటు





ప్రభుత్వ భూములను పరిరక్షించాలనిడిమాండ్ చేశారు. నెక్కొండలోని ప్రభుత్వ భూములు సర్వేనెంబర్ 436, 32/1లలో భూములను ఆక్రమించి ప్రభుత్వ అగ్నిమాపక కేంద్రాన్ని కూల్చివేసి దాని భూమిని సాగు చేస్తున్న యాదవ్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. గత 45రోజులుగా పేదలు ప్రభుత్వ భూములను రక్షించాలన్న కలెక్టర్ ఆదేశాలు అమలు చేయాలని, ఆందోళన చేస్తున్న పేదలపై అక్రమ కేసులు బనయించడంపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వభూము లను రక్షించడంలో లేకపోవడం హాస్యస్పదం అన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఈదునూరి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలు అమలు చేయాలంటూ ప్రభుత్వ భూములను రక్షించాలంటూ ఈ నెల 19 నుండి నెక్కొండ తహసిల్దార్ కార్యాలయం ముందు రిలేనిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మాదాసి యాకూబ్, స్థానిక పేదలు కవిత, అనుష, వీరమ్మ, నర్సమ్మ, సరిత, బుల్లి, సంతోష,రాధా, ప్రతాప్, సామ్య, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల జోరుతో ప్రతిపక్ష నేతల బేజారు : చల్లా



నవతెలంగాణ-సంగెం

గ్రామాల్లో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రభుత్వం జోరు కొనసాగిస్తుంటే, బిత్తరపోయి ప్రతిపక్ష పార్టీల నాయకులు నివ్వెరపోయి భోరున విలపిస్తున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కాట్రాపల్లి గ్రామంలో రూ.1.05 కోట్లతో కాట్రపల్లి గ్రామం నుండి వడ్డెరగూడెం వరకు నూతనంగా మంజూరైన బీటీరోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభం చేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో మార్చి నెలలో అకాల వర్షాలకు పంట దెబ్బతిని నష్టపోయిన 484 మంది రైతులకు గాను రూ.56 లక్షలకు పైగా విలువచేసే చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ పూలుగు సాగర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమావేశంలో ఏదో గందరగోళం సృష్టించాలని ప్రయత్నించగా ఎమ్మెల్యే దీటుగా సమాధానం చెప్పారు. పైరవీలు, నాయకుల పెత్తనం, ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం వంటి పనులు తమకు చేతకాదని మాకు ప్రజలకు సేవ చేయడమే తెలుసని ఆయన ఇతర పార్టీల నాయకులకు చురకలు అంటించారు. అనంతరం రైతులకు పంట నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులుగు సాగర్ రెడ్డి, చింతిరెడ్డి బుచ్చిరెడ్డి,రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు,ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, పసునూరి సారంగపాణి, ఎంపీటీసీ గాయపు ప్రచూర్ణభాస్కర్‌రెడ్డి,ఉపసర్పంచ్ జల్లిక రజిత ఐలయ్య, తహ శీల్దార్ రాజ్‌కుమార్,ఎంపీడీవో వెంకటేశ్వరరావు,పీఆర్,వ్యవసాయ అధికారులు జ్ఞానేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్

కులవృత్తులను ప్రోత్సహించడంతోపాటు, పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం ముందుకెళ్తున్నదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని కుంటపల్లి గ్రామంలోని ఊరచెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కావటి వెంకటయ్య, ఎంపీపీ కందగట్ల కళావతి,జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి,రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి,మత్స్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఖానాపురం



మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అధ్యక్షతన ఎంపీడీవో సుమనవాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. సమావేశానికి అన్నిశాఖల అధికారులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మండలంలోని అన్ని శాఖల సంబంధించిన నివేదికలను రివ్యూ చేశారు. అనంతరం నాజీ తండా సర్పంచ్ బాలకిషన్ మాట్లా డుతూ మంగళవారి పేట క్లస్టర్ పరిధిలో నూతనంగా 5 గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయని తెలిపారు. ఆయా గ్రామాలకు ప్రత్యేక రేషన్ షాపులు, వృద్ధులు పింఛన్లు తీసుకోవడానికి పోస్ట్ ఆఫీసులు, ఐకేపి కి సంబంధించిన సౌకర్యాలు అన్ని గ్రామాలకు ఏర్పాటు చేయాలని కోరగా స్పందించిన ఎంపీపీ గతంలో ఆయా సమస్యలపై తీర్మానం చేయడం జరిగిందని మళ్లీ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నామని తెలిపారు. అనంతరం నేటిపారుదల శాఖ ఇంజనీర్ రమేష్ బాబు మాట్లాడుతూ పాకాల ఆయకట్టు కింద 30 వేల ఎకరాలు ఉన్నాయని కాగా ప్రస్తుతానికి ఒక్క లస్కర్ కూడా అందుబాటులో లేంని తెలిపారు. 1000 ఎకరాలకు ఒక లస్కర్ చొప్పున 30 మంది లస్కర్లను ఆయకట్టుకు కేటాయించాలని కోరారు. స్పందించిన ఎంపీపీ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రెడ్డి, పృధ్వీరాజ్, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, వెంకటరామ నరసయ్య, ఏఈ లు సంపత్, మౌనిక, డాక్టర్ జ్యోతి, శ్రీనివాస్ ఎంపీఓ, మంగ్యఅధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితర బాధ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధే ఎజెండాగా ముందుకు : ఎమ్మెల్యే నన్నపునేని

నవతెలంగాణ-మట్టెవాడ



నియోజకవర్గ అభివృద్ధి తమ మొదటి అజెండాగా ముందుకు నడుస్తు న్నాలమని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 37వ డివిజన్లో 4 కోట్ల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు , ఇతర అభివృద్ధిపనులకు ఎమ్మెల్యే నరేందర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో 4వేల కోట్ల నిధులుతో అద్భుతప్రగతి సాధిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. 37వ డివిజన్ సందర్శనలో బాగంగా డివిజన్ లో పర్యటిస్తు పేరుకవాడలో ఏర్పాటు చేసిన బిఆర్‌ఎస్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. వాడవాడలా తిరుగుతూ ప్రజల సమస్యలను అడుగుతూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఏదైనా సమస్య ఉంటే తనకు తెలియజేయాలని ప్రజలు తెలిపే సమస్యలను రాసుకున్నాడు అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్,కేటీఆర్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందని అందుకే మనకు అత్యధిక నిదుకు కేటాయించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేడు 37వ డివిజన్ లో 4కోట్ల నిధులతో అన్ని ప్రాంతాలను గొప్పగా అభివద్ధి చేసుకోవడానికి నేడు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు ప్రజల అభ్యున్నతి, నియోజకవర్గ అభివద్ధి ధ్యేయంగా తాను రాజకీయాల్లోకి వచ్చానని అందుకే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ముందు ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు. మరోమారు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నామని తనని మరింత మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, డివిజన్ అధ్యక్షులు సంగరబోయిన విజయ్,మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్గీకరణ ఉద్యమానికి పూర్తి మద్దతు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ అన్నారు. రాబోయే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ ఎంఎస్పి వరంగల్ తూర్పు ఇంచార్జ్ ఈర్ల కుమార్ ఆధ్వర్యంలో కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్‌లో చేపట్టిన రిలేనిరాహార దీక్షలు శుక్రవారం మూడో రోజుకు చేరాయి. కార్యక్రమానికి పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంద రాజు దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మీసాలప్రకాష్ మాట్లాడుతూ బిజెపి పార్లమెంటులో వర్గీకరణ బిల్లుపెడితే కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఈనెల 17న జరిగే విజయభేరి సభలో కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలు పార్లమెంటు సమావేశాలలో ఎస్సీవర్గీకరణ పెట్టే విధంగా చూడాలని కోరుతామన్నారు. కార్యక్రమంలో మంద రాజు, పోలేపాక యాదగిరి, కందుల వినయ్ కుమార్, పూసల శ్రీనివాస చారి, కృష్ణవేణి, సందెలలాజర్, కలకోట దేవేందర్, మల్లన్న పాల్గొన్నారు.



మట్టి వినాయక ప్రతిమలు.. పర్యావరణ హితం



నవతెలంగాణ-రాయపర్తి

పర్యావరణ హితం కోసం మట్టి వినాయక ప్రతిమలను నెలకొల్పి భక్తి శ్రద్ధలతో నవరాత్రులు పూజలు నిర్వహించుకోవాలని రాయపర్తి ప్రభుత్వ పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం పర్యావరణ పరిరక్షకులు రావుల భాస్కర్‌రావు అన్నా రు. శుక్రవారం మండలకేంద్రంలో మట్టి వినాయక విగ్రహాలని ఏర్పాటు చేయా లంటూ పాఠశాల విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వ హించారు. అనంతరం భాస్కర్ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతఅన్నారు. జల వనవనరులు కాలుష్యం కాకుండా కాపాడు కోవా ల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయన రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను ఉపయోగించవద్దని కోరారు. రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలను జలాశయాల్లో నిమజ్జనం చేయడం వల్ల ఆ నీరు కలుషితం అవుతుందని వివరించారు. రసాయనాలు దేవతలకు కూడా ప్రీతిపాత్రం కాదన్నారు. మట్టి వినాయక విగ్రహాలనే వాడదామంటూ ప్రజలకు పిలుపు ఇచ్చేలా, ప్రజల్లో చైతన్యం కలిగించేలా ప్రతి ఒక్క పర్యావరణ ప్రేమికుడు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ ఆకుల నరేందర్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు శివపురం వీరభద్ర శర్మ, గుగులోతు సునీత, గాదె ప్రవీణ్ రెడ్డి, కడగా యురోహిని, ప్రభాకర్, శోభ, ఉమా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రావుల అనిల్ కుమార్, సునీల్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల నుండి మూలతాళ్ల మీదుగా పరకాల పట్టణం వరకు బీటీరోడ్డు నిర్మాణానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జెడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి నిధులు మంజూరు చేయడంతో బీటీ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం శుక్రవారం పంచాయతీరాజ్ శాఖ అధికారులు సందర్శించి స్థలాన్ని పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టే స్థలం వద్దకు వాహనాలు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఎంపిటిసి మేకల శ్రీనివాస్, ఉప సర్పంచ్ అట్ల తిరుపతి, నాయకులు నాగిరెడ్డి, రైతులు ఏర్పాటు చేసిన ట్రాక్టర్ లో పంచాయతీరాజ్ శాఖ డిఈ లింగారెడ్డి, ఏఈ రాజేష్ రెడ్డి సందర్శించి స్థల పరిశీలన చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే రైతుల సమస్యలు తొలగిపోతాయని, బీటీ రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతికి ఎంపీటీసీ మేకల శ్రీనివాస్ ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

నేషనల్ హైవే రోడ్డుపై గుంతల పూడ్చివేత



నవతెలంగాణ-శాయంపేట

పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట నుండి కొత్తగట్టు సింగారం వరకు నేషనల్ హైవే రోడ్డుపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటూ తరచు ప్రమాదాల బారిన పడుతున్నారు. వీటిని గుర్తించిన ఎస్సై దేవేందర్ ప్రమాదాల నివారణకు ఎన్‌హెచ్ రోడ్డు పై ఏర్పడిన గుంతలలో డబ్ల్యూ ఎం ఎం మెటీరియల్ పోయించి డోజర్ తో చదును చేయించారు. రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి వేయించిన పోలీసులను వాహనదారులు అభినందిస్తూ ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

జిల్లాలో జోరుగా వైన్‌షాపుల అక్రమదందా



అమాయకులే టార్గెట్‌గా మద్యం విక్రయాలు

కాలం చెల్లిన బీర్ల అమ్మకాలతో నిలువుదోపిడి

అప్రమత్తమైన సీపీ ఏవీ.రంగనాథ్

పలుచోట్ల టాస్క్‌ఫోర్స్ దాడులు

రూ.2లక్షల విలువైన బీర్ల నిల్వలు సీజ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

జిల్లాలో జోరుగావైన్‌షాపుల అక్రమ దందా కొనసాగుతోంది. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల కళ్లు కప్పి వైన్‌షాప్ నిర్వాహకులు అక్రమ మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. బహిరంగంగానే కాలం చెల్లిన బీర్లను కౌంటర్లలో ఏర్పాటుచేసి అమాయకులే టార్గెట్‌గా అక్రమ దందా కొనసాగిస్తున్నారు. వరంగల్ నగర పోలీసుకమిషనర్ ఏవీ.రంగనాథ్ విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని అప్రమత్తం చేసి నగరంలోని పలు వైన్‌షాపులపై మెరుపు దాడులు నిర్వహించారు. ఐదు టీములుగా విడిపోయి ఏకకాలంలో నాలుగు వైన్‌షాపులపై శుక్రవారం నిర్వహించిన మెరుపుదాడుల్లో సమారు రూ.2 లక్షల విలువచేసే కాలం చెల్లిన బీర్లను గుర్తించి సీజ్ చేశారు. కాలంచెల్లిన బీర్ల విక్రయాల బాగోతంపై వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ అలిగేటి మధుసూదన్ మీడియాకు వెల్లడించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. వేసవికాలంలో బీర్లకు డిమాండ్ ఉంటుందని వైన్‌షాప్ యజమానులు ఐఎంఎఫ్ఎల్ నుంచి పెద్దఎత్తున ఆర్డర్లుపెట్టి బీర్లను నిల్వ చేసుకున్నట్లు తెలిపారు. వైన్‌షాపు యజమానులు ఆశించిన రీతిలో బీర్ల విక్రయాలు జరగలేదని, దీంతో బీర్ల విక్రయించేందుకు ఉన్న కాలపరిమితి ముగిసిందని తెలిపారు. కాలంచెల్లిన బీర్లను సదరు కంపెనీలకు తిరిగి అప్పగించడమో లేదా ధ్వంసం చేయడమో జరగాలన్నారు. వైన్‌షాప్ యజమానులు ఆర్థికంగా నష్టపోవడానికి ఇష్టపడక గుట్టుచప్పుడు కాకుండా వినియోగదారులను మోసం చేసే స్కెచ్ వేసి అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పెట్టుబడులను నష్టపోకుండ ఉండేందుకు బీర్లపై ముద్రించిన ఎక్స్‌పైరీ డేట్స్ కనిపించకుండా ఉండేవిధంగా కంప్యూటర్ ద్వారా స్టికర్స్ తయారీచేసి బీర్లపై అంటించి దర్జాగా విక్రయాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తయారీ తేదీ నుండి నిర్ణీత కాల పరిమితిలోగా విక్రయాలు జరుపుకోలేక మందుబాబుల వద్ద ఎంఆర్‌పీ ధరల ప్రకారం విక్రయిస్తూ వారిప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ఈ విషయంపై వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్‌కు వచ్చిన విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులకు పక్కాసమాచారం అందించారని తెలిపారు.

వరంగల్ ట్రైసిటీలోని పార్క్ లైన్ వైన్స్ షాపులలో జోరుగా బహిరంగంగా కాలం చెల్లిన బీర్ల దందాపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఐదు టీములుగా విడిపోయి ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. టాస్క్‌ఫోర్స్‌కు చెందిన ఐదుగురు ఇన్ స్పెక్టర్ల నేతృత్వంలో శుక్రవారం దాడులు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. బీరావైట్, బీరాచిన్న సీసాబీర్లు, బీరా గోల్డ్ టిన్, బ్రో కోడ్ కంపెనీ బీర్ల కాల పరిమితి గడువు ఈఏడాది మే 10వ తేదీతో ముగిసిందని ఎక్స్‌పైరీ డేట్స్ కనిపించకుండా స్టిక్కర్స్ వేసి బీరు ప్రియులను మోసం చేస్తున్నట్టు టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడితో బట్టబయలైందన్నారు. సుబేదారి ఫారెస్ట్ ఆఫీస్ వద్ద గల పార్క్ లైన్‌వైన్స్, కాకతీయ యూనివర్సిటీ క్రాస్‌రోడ్డులోగల పార్క్‌లైన్ మాల్, హన్మకొండ పెద్దమ్మగడ్డలోని పార్క్ లైన్ వైన్స్, వరంగల్ గోపాలస్వామిగుడి వద్ద గల పార్క్‌లైన్ వైన్స్ షాపులపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించినట్లు తెలిపారు.

కాలం చెల్లిన బీర్లను సదరు కంపెనీలకు వాపస్ పంపకుండా, ధ్వంసం చేయకుండా వైన్ షాప్ యజమానులు ఆర్థికంగా నష్టపోవడానికి ఇష్టపడకుండా గుట్టుచప్పుడు కాకుండా వినియోగదారులను మోసం చేస్తున్నట్లు గుర్తించి వారి వద్ద రూ.2 లక్షల విలువైన కాలం చెల్లిన బీర్లను సీజ్‌చేసినట్లు ఆయన వెల్లడించారు. సీజ్ చేసిన బీర్లతో పాటు తదుపరి చర్యల కోసం సుబేదారి, హన్మకొండ, కేయూసీ, మట్వాడ పోలీసు స్టేషన్‌లలో అప్పగించి కేసు నమోదు చేయించినట్లు తెలిపారు.

సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా జరపాలి

సమైక్యతా దినోత్సవం అంటే ఏమిటో కేసీఆర్ వివరించాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-హన్మకొండ

సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా గుర్తించి అధికారికంగా ఉత్సవాలు జరుపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండలోని హరిత హెూటల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే తెలంగాణాకు 1948 సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చిందని,హైదరాబాద్ సంస్థానంలో నిజాం పీడ తొలగకపోవడం వల్లనే సిపిఐ తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందని చెప్పారు. దాంతో నిజాంకు గత్యంతరం లేకనే కేంద్రం లోని పటేల్ ప్రభుత్వానికి లొంగిపోయారని, అప్పటికే తెలంగాణలోని భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు గ్రామాలను వదిలి పట్టణాలకు వలస వెళ్ళారని తెలిపారు. సిపిఐ ఆద్వర్యంలో మూడు వేల గ్రామాలను విముక్తి చేయడం, 10 లక్షలఎకరాల భూమిని పంచడం జరిగిందని, ఆ పోరాటంలో నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని అన్నారు. అంతటి మహత్తర పోరాటం ప్రపంచంలోనే ఎక్కడా జరుగలేదని, నేడు సాయుధ పోరాటాన్ని పక్కదారి పట్టించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ లు ప్రజలను మభ్య పెడుతున్నాయని అన్నారు.

బీజేపీ చెబుతున్నట్లుగా పటేల్ ప్రభుత్వం విమోచన చేస్తే ప్రజలపై ఆకృత్యాలకు పాల్పడిన శత్రురాజు నిజాంకు రాజ్ ప్రముఖ్ బిరుదు ఎందుకు ఇచ్చి,ఏటా కోటి రూపాయల భరణం ఎందుకు ఇచ్చారని, కాసీం రజ్వీని పాకిస్తాన్‌కు పారిపోయేందుకు అవకాశంఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. సాయుధ పోరాటాన్ని బీజేపీ నాయకులు హిందూ, ముస్లింల గొడవగా చిత్రీకరిస్తున్నారని, అసలు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలోనే మఖ్దుం మొయినుద్దీన్ ఉన్నారని, ఆ పోరాటంలో షేక్‌బందగీ, షోయాబుల్లా ఖాన్ లాంటి ఎందరో ముస్లిం లు చనిపోయారని అన్నారు. ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సాయుధ పోరాటం పేరెత్తకుండా ఎంఐఎంకు భయపడి సెప్టెంబర్ 17న సమైక్యతా దినోత్సవం పేరుతో వేడుకలు జరుపుతున్నారని, కేసిఆర్ కు ప్రజలపై ప్రేమ ఉంటే తెలంగాణ విలీన దినోత్సవం పేరుతో అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేదంటే సాయుధ పోరాటాన్ని వక్రీకరించి అవమానించి నట్లుగానే బావిస్తామని చెప్పారు. ఆ పోరాటంలో అసువులు బాసిన కమ్యూనిస్టు వీరులను గుర్తించి గౌరవించాలని, ఎంఐఎం ఒత్తిడికి లొంగవద్దని సూచించారు.

హైదరాబాద్ కు వస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా దీనిని భూస్వాములపై జరిగిన పోరాటమేనని ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు.

జమిలి పేరుతో బీజేపీ డ్రామా

జమిలి ఎన్నికల పేరుతో బీజేపీ పెద్ద డ్రామా ఆడుతున్నదని కూనంనేని సాంబశివరావు విమర్శించారు.పార్లమెంటు ఎన్నికలలో గెలవలేమన్న భయంతోనే జమిలికి తెర లేపారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నిక, కర్నాటక ఎన్నికలతోనే బీజేపీ ప్రభంజనం ఆగిందని, రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలలోనూ బీజేపీ గెలవదన్నారు. అందుకే జమిలి పేరుతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, జమిలి ఎన్నికలు రాజ్యాంగ, ప్రజాస్వామ్య విరుద్ధమని చెప్పారు.

విమర్శల నుండి తప్పించుకొనేందుకే కవితకు నోటీసులు

కేంద్రంలో, రాష్టాల్లో ప్రతిపక్షాలను అణిచివేసే రాజకీయాలు నడుస్తున్నాయని, వాటిని తాము వ్యతిరేకిస్తామని చెప్పారు. ఏపిలో చంద్రబాబు అరెస్టు విషయంలోనూ ఇదే జరిగిందని, ఎమ్మెల్సీ కవితపై ఆరోపణలు ఉంటే ఇన్ని రోజులుగా ఎందుకు ఆగారని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయనే విమర్శలు తప్పించుకునేందుకే కవితకు మళ్లీ నోటీసులు పంపారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.వెంకట్రాములు, నేదునూరి జ్యోతి, హనుమకొండ, వరం గల్, ములుగు జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, తోట మల్లికార్జున రావు, రాష్ట్ర నాయకులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్య దర్శులు తోట బిక్షపతి, మద్దెలఎల్లేష్, జిల్లా నాయకులు మోతె లింగారెడ్డి, కర్రె లక్ష్మ ణ్, మునిగాల బిక్షపతి, దుప్పటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఏకశిల'లో షీ టీమ్ అవగాహన సదస్సు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇటీవలీ కాలంలోఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాలు, మహిళలు ముఖ్యం గా చిన్నారులపై జరుగుతున్న అమానుష సంఘటనలపై విద్యార్థినీల్లో అవగాహన కలిగించేం దుకు కేయూసీ రోడ్‌లోని ఏకశిల హైస్కూల్‌లో శుక్రవారం 'షీ టీం' వారితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మ హిళలు విద్యార్థులపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలను ఎలా ఎదుర్కోవాలో మెలకువలు జాగ్రత్తలు వివరించారు. ముఖ్యంగా సామాజికమాధ్యమాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆడపిల్లలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమాస్పదంగా కనిపిస్తే తమకు వెంటనే సమాచారం అందించాలన్నారు. సైబర్‌క్రైమ్ నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1930 నెంబరును ఉపయోగించుకోవాలని కోరారు.


ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి, షీటీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ బిక్షనాయక్, సూర్యనాయక్, లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు దరఖాస్తు గడువు పొడగింపు లేదు

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద దళితుల జీవనోపాధి కల్పించడానికి రెండో విడత అందిస్తున్న దళిత బంధు పథకానికి ఈనెల 16 వరకు మాత్రమే దరఖాస్తు గడువు ఉందని, గడవు పొడిగింపు లేదని ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి శుక్రవారం తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించిన ఓటర్ లిస్ట్‌ల జాబితా తయారీ వలన ధ్రువీకరణ పత్రాల జారీ ఆలస్యం కావడంతో రెండుపర్యాయాలు గడువు పెంచినట్లు తెలిపారు. గడువు పెంచాలని విజ్ఞప్తులు వస్తున్నప్పటికీ, ఈ ప్రక్రియ తదుపరి చర్యలు తీసుకొనుటకు అడ్డంకిగా మారుతుండడంతో గడువు పొడిగింపు చేపట్టడం లేదని తెలిపారు. మీసేవ కేంద్రాలలో ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్న రసీదులతో ఈనెల 16న 5 గంటలలోపు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-కాజీపేట

చికిత్సా పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కాజీపేట సీఐ సర్ల రాజు తెలిపిన వివరాల మేరకు దర్గా కాజీపేటకు చెందిన దండు రాజు రైల్వేలో గ్యాంగ్ మెన్ ఇంఛార్జి గ కాజీపేట దర్గా రైల్వే గేటు వద్ద 8వ తేదీన విధులు నిర్వహిస్తుండగా ఒక భిక్షాటన చేసే గుర్తు తెలియని 50 ఏళ్లలోపు మగ వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండగా, వెంటనే అక్కడికి వెళ్లి 108 కి ఫోన్ చేయగా అంబులెన్స్ సిబ్బంది వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు బట్ట తల, గుబురు గడ్డం, మీసాలు కలవు, వెంట్రుకలు నల్లగా ఉన్నవన్నారు.మతిని కుటుంబసభ్యులు ఎవరైనా ఉంటే కాజీపేట పోలీసులను సంప్రదించాలన్నారు.

కాకతీయ నంది అవార్డుకు జయరాజ్ ఎంపిక

నవతెలంగాణ-కాజీపేట

సామాజిక సేవారంగంలో విస్తతమైన సేవలను అందిస్తున్న మడికొండ పోలీస్ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జయరాజ్ కాకతీయ నంది అవార్డుకు ఎంపికయ్యారు. కన్నతల్లి ఫౌండేషన్ వరంగల్ వారు అవార్డుకు ఎంపిక చేయగా ఈనెల 17న ఉర్సు వద్ద గల లష్మీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డుఅందుకోనున్నారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబు ల్ జయరాజ్ మాట్లాడుతూ అవార్డురావడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. భవిష్యత్తును మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు.

ఆత్మకూరు పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు కుటుంబ సభ్యుల సహకారంతోనే ఆత్మ కూరును ఆదర్శంగా అభివృద్ధి చేయడంతో రాష్ట్రఉత్తమ మేజర్ గ్రామ పంచాయితీ అవార్డు వచ్చిందని సర్పంచ్ పర్వతగిరి రాజు అన్నారు. శుక్రవారం పంచాయితీ కార్యాలయంలో పాలకవర్గసభ్యులతో సమావేశం అనంతరం పరిశుద్ధ కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పర్వతగిరి రాజు మాట్లాడుతు నా కుటుంబ సభ్యులైన గ్రామా ప్రజలందరికి ఈ అవార్డును అంకితం చేస్తున్నానన్నారు.అందరం కలిసి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు పార్టీలకతీతంగా అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేవూరి జయశ్రీ జయపాల్ రెడ్డి, కాడబోయిన రవి యాదవ్, నత్తి రవి, పొదిల సదయ్య, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-హసన్‌పర్తి

అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల చక్రపాణి అన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహశీల్దారు కార్యాలయం ఆవరణలో చేపట్టిన నిరవధిక దీక్షను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల చక్రపాణి, సహాయ కార్యదర్శి పుల్ల అశోక్ సందర్శించి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత నాలుగు రోజులుగా అంగన్‌వాడీ ఉద్యోగులు శాంతియుతంగా సమ్మె చేస్తున్నారన్నారు. సమ్మెలో సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వమే అంగన్‌వాడీ ఉద్యోగులను రెచ్చగొట్టే విధంగా అంగన్‌వాడిసెంటర్‌ల తాళాలు పగులగొట్టడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న సంఘాలను చర్చలకు పిలిచిసమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో సమ్మెను ఉధతం చేస్తామని దానికి ప్రభుత్వమే భాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వస్తే మన బతుకులు మారుతాయని, ప్రజలు నమ్మి అధికారమిస్తే తెలంగాణ రాష్ట్రంలో ఆడ బిడ్డలకు న్యాయం ఎక్కడుందో ప్రభుత్వమే చెప్పాలని ప్రశ్నించారు. అంగన్‌వాడీ ఉద్యోగులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనిస వేతనాలు రూ.26000 గ్రాంటుగా చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఆన్‌లైన్ పని విధానము రద్దు చేయాలని, జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెన్‌ఫిట్ రూ.10 లక్షలు ఇవ్వాలని, ఆయాలకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జనగాని స్వరూప, కిరిట, విజయ, కే. జ్యోతి, కే.ఉమా, సిహెచ్.స్వరూపారాణి, రాజేశ్వరి, ఉమా, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు వారసులు కమ్యూనిస్టులే

సీపీఎం హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి సంపత్



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్రానికి అసలు వారసులు కమ్యూనిస్టులేనని సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అన్నారు. శుక్రవారం 31 వ డివిజన్ హంటర్ రోడ్డు లోని ఎమ్మార్ భవన్ లో సౌత్ మండల ప్రజాసంఘాల అధ్యక్ష, కార్యదర్శిల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంపత్ మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తరమైన వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనన్నారు. తెలంగాణ రైతాంగసాయుధ పోరాటానికి ఏమాత్రం సంబంధంలేని ఆర్ఎస్ఎస్, బీజేపీ రజాకర్లకు వ్యతిరేకంగా హిందువులు పోరాటం చేశారని ఒక తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తుందని ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం జరిగినప్పు డు తెలంగాణలో ఆర్ఎస్ఎస్, బీజేపీ వ్యక్తులు ఏ ఒక్కరోజు పోరాటంలో పాల్గొనక పోగా భూస్వామి, నైజాం నవాబులకు తొత్తులుగా పనిచేశారని ఆయన ఆరోపిం చారు. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా ఎన్నో భూ సమస్యలను పరిష్క రించి పేదలకు భూములు పంచిపెట్టిన చరిత్ర ఒక ఎర్రజెండాకు మాత్రమే దక్కుతుందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి మహిళ లోకం ముందుకు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో వేల ఎకరాల భూమిని దొరల నుంచి లాక్కుని పేద ప్రజలకు ఇచ్చిన చరిత్ర ఎర్రజెండాకు మాత్రమే ఉందన్నారు. కేంద్రం లోని బీజేపీ, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వాలు ప రస్పరం సహకరించుకుంటూ పేదలపై భారం మోపేలా పాలన కొనసాగస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు అమ్ముతుంటే టీఆర్ఎస్ సర్కారు రాష్ట్రంలోని ప్రభుత్వ భూములను అమ్మేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అలకుంట యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, పల్లకొండ శ్రీకాంత్, సాంబరాజు శ్వేతా, భారతి, కుమరస్వామి, రాణి, శోభ, స్రవంతి, చామంతి, కర్ణకర్, సంపత్ పాల్గొన్నారు.

పేరుకే పరిమితమైన 24 గంటల వైద్య సేవలు

మధ్యాహ్నం వరకే వైద్యులు, సిబ్బంది విధులు





నవతెలంగాణ-కమలాపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి వైద్యం అందాలనే ఉద్దేశంతో వైద్యరంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన అది పేదవాడికి అందనంత దూరంలో ఉన్నాయని కమలాపూర్ 30 పడకల ఆసుపత్రి అందుకు నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వం 30 పడకల ఆసుపత్రి ద్వారా 24 గంటల వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో కమలాపూర్ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఇక్కడ పనిచేసే వైద్యులు సమయపాలన పాటించరనే విమర్శలు ఆరోపణలు అనేకం ఉన్నాయి. వైద్యులు సొంతంగా ప్రైవేట్ క్లినిక్ ఏర్పాటు చేసుకొని 2 గంటల వరకే పని ముగించుకొని తమ ప్రైవేటు క్లినిక్లలో పని చేసుకుంటారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలకు రోగులకు 24 గంటలు అందుబాటులో ఉండాల్సిన వైద్యులు 2 గంటలు దాటిందంటే తమ విధులకు డుమ్మాకొట్టి ప్రవేట్ క్లినిక్‌లో పని చేసుకుంటున్నారు. ఏదైనా సంఘటన జరిగితే 24గంటలు అందుబాటులో ఉండాల్సిన వైద్యులు అందుబాటులో ఉండడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి 30 పడకల ఆసుపత్రి సూపర్డెంట్ పై చర్యలు తీసుకుంటానని చెప్పిన ఇప్పటివరకు సూపర్డెంట్ పై చర్యలు తీసుకోకపోవడం గమనార్హం నిత్యం సుడిగాలి పర్యటనలు చేస్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి 30 పడకల ఆసుపత్రి పై పర్యవేక్షణ ఉండాలని మండల ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ హాస్పిటల్ కు దీటుగా వైద్య సేవలు అందిస్తున్న ఇక్కడ పనిచేసే వైద్యులు మాత్రం విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పేదవాడికి వైద్యం అందలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఇప్పటికైనా 30 పడకల ఆసుపత్రి పై శ్రద్ధ వహించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సమగ్ర శిక్ష ఉద్యోగుల వినతి



నవతెలంగాణ-హన్మకొండ

హన్మకొండ వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని తమ డిమాండ్లు నెరవేర్చాలని శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. హనుమకొండ ఏకశిలా ధర్నా చౌక్ వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 18 రోజులకు చేరుకున్నాయి. 18 రోజుల రిలే నిరాహార దీక్షలో ఉద్యోగులు కూరగాయలు అమ్ముతూ తమ నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని సమగ్రశిక్షలో పనిచేస్తున్న 26వేల కాంట్రాక్ట్ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. పలువురు ఉపాధ్యాసంఘాల బాధ్యులు, ఉపాధ్యాయుల దీక్షా శిబిరం సందర్శించి మద్దతు పలికారు. కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు వీరమల్ల శశిధర్, స్వాతి, శ్రీధర్ గౌడ్, మొగిలిచర్ల శ్రీనివాస్, కే శ్రీనివాస్ ఉద్యోగులు, మనోజ, మున్ని, రాజు, రవికుమార్, షఫీ, పబ్బు రాజు, శ్రీకాంత్, రాజ్ కుమార్, ఉమ, రాధిక, రేవతి, ఆనందం, యాదగిరి, రాజునాయక్ తదితర హన్మకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజు కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటాం

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మున్సిపల్ శాఖలో దినసరి కూలీగా పనిచేస్తూ మృతిచెందిన రాజు కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ తరపున అండగా ఉంటూ వారి పిల్లల ఉన్నత చదువులకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలుపుతూ రాజు కుటుంబ సభ్యులను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ లష్కర్ సింగరానికి చెందిన మున్సిపల్ కార్మికుడు ఎర్ర రాజు వరంగల్ మహానగర పాలక సంస్థలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించగా వినయ్‌భాస్కర్ అతని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటానని, వారి ముగ్గురు అమ్మాయిల చదువులు నేనే చూసుకుంటానని హామీఇచ్చారు.ఎర్ర రాజుభార్య లలిత మున్సిపల్ కార్యాల యంలో ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం ఇచ్చి ఆదుకున్నారు. ఎటువంటి సమయంలోనైనా, ఆపద కాలంలో ఒక అన్నగా అండగా ఉంటానని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు.

పోషకాహారంతోనే తల్లిబిడ్డలు క్షేమం



నవతెలంగాణ-హసన్‌పర్తి

పోషకాహారంతోనే తల్లిబిడ్డలు క్షేమమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.స్వరూప అన్నారు. మండల కేంద్రంలోని 3వ అంగన్ వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ మేకల భాగ్యలక్ష్మీ ఆధ్వ ర్యంలో పోషన్ మాసోత్సవాన్ని పురస్కరించుకొని పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.స్వరూప మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు ఎల్.నిరజ, గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికలు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి : బెల్లకొండ వెంకటేశ్

నవతెలంగాణ-బచ్చన్నపేట



అమరవీరుల సంస్మరణ బహిరంగ సభ ఈనెల 17న జనగామలోని కామాక్షి ఫంక్షన్ హాల్‌లో ఉంటుందని, పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కేసిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎడబోయిన సాయిరెడ్డితోపాటు పోరాట అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దోపిడీ, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు కమ్యూనిస్టులు వీరోచిత పోరాటాలు చేశారని, 4వేలమంది అమరులయ్యారని అన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు. ఈ కార్యక్ర మంలో రవీందర్‌రెడ్డి, బైరగోని బలరాములు, ఇమ్మడి బుచ్చిరెడ్డి, రామగల్ అశోక్, నాంపల్లి సిద్ధులు, గాల్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

17న కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17న హైదరాబాద్‌లో నిర్వహించే భారీ బహి రంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయ కురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కోరారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లా డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేయబోయే డిక్లరేషన్ ప్రణాళికను వివరించేందుకు హైదరాబాద్ తుక్కుగూడలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న విజయభేరి భారీ బహిరంగ సభకు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తరలిరావాల న్నారు. విజయోత్సవ సభతో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడానికి నాంది పలుకుతుందని అన్నారు. విజయభేరి సభలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పాటుపడే 5 ప్రణాళికలను ప్రకటిస్తుందని తెలిపారు.



విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి : మంత్రి

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రతీ విద్యార్థి శాస్త్రవేత్తలుగా ఎదిగి,విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, నైపు ణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని గూడూరు గురుకు ల పాఠశాల, కళాశాలలో గీతం యూనివర్సిటీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల ప్రి న్సిపాల్ మనోహర అధ్యక్షతన జరిగిన సైన్స్ ఫేర్, క్విజ్ పోటీల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా గురుకుల పాఠశాలలు కళాశా లలను ఏర్పా టు చేశారని తెలిపారు. ప్రతి విద్యార్థి సైన్స్‌ఫేర్‌లో ప్రతిభను కనబరి చేందు కు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్తమ ప్రయోగా లను ప్రదర్శించిన విద్యార్థులకు మంత్రి ప్రోత్సాహక బహుమతులు అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు సర్పం చు మంద కొమరయ్య, ఎంపీటీసీ చెరుపెల్లి రాజేశ్వరి, విజయ్ కుమార్, మండలా ధ్యక్షుడు పసునూరి నవీన్, గీతం యూనివర్సిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

తెలంగాణను అప్పులకుప్పగా మార్చిన సీఎం

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బొల్లపల్లి క్రిష్ణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనుడు కేసీఆర్ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (వైద్య విభాగం) డాక్టర్ బొల్లపల్లి క్రిష్ణ ధ్వజమెత్తారు. శుక్రవారం చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల, స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో ఇప్పగూడెం గ్రామంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర సాగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రమొస్తే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెక రాల భూమి, నీళ్ళు, నిధులు, నియామకాలు అంటూ నమ్మబలికి గద్దెనెక్కిన కేసీ ఆర్ నేటికీ ఇచ్చిన మాట నెరవేర్చిన పాపాన పోలేదని మండిపడ్డారు. మోసకారి కేసీఆర్ మాటలు నమ్మి మరోమారు అధికారం ఇస్తే, రాష్ట్రప్రజలు తీవ్ర ఇబ్బందు లకు గురవుతారని ఆరోపించారు. నియోజక వర్గంలో ఇద్దరూ ఉప ముఖ్యమంత్రి స్థాయి నాయకులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య నియోజక వర్గాని కి ఏం చేశారని ప్రశ్నించారు. అధికార బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎంతమందికి దళిత బంధు, డబల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చారో లెక్కచెప్పాలన్నారు. బంగారు తెలంగాణ అని మోసం చేస్తూ, కేసీఆర్ మిగులు బడ్జెట్ గల రాష్ట్రాన్ని రూ. 5లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని, ఇలాంటి జూటా పాలనను ప్రజలు ఇంకా నమ్మే పరిస్థితి లే దన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ఏకైక పార్టీ ఉందంటే కేవలం కాం గ్రెస్ పార్టీయేనని, ప్రజలు ఆదరించాలని, ప్రజలకు సేవ చేసేందుకు అందుబాటు లో ఉంటుందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ రాష్ట్రంలో, నియోజకవర్గంలో గెలు పు బాహుటా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సదయ్య గౌడ్, కత్తుల కట్టయ్య, ఉమ్మడి జిల్లా ఓబీసీ సెల్ మాజీ అధ్యక్షులు అయ్యప్ప, నాయకులు తాళ్ళపల్లి రాజయ్య, సంపత్, వెంకటస్వామి, యాదగిరి, చుక్క ఆగయ్య, సుమన్, ఇల్లందుల అనిల్, సురేష్ పాల్గొన్నారు.

ఆర్టీఐలో దరఖాస్తుపై డీఈఓ జాప్యం...

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఆర్టీఐలో దరఖాస్తు చేసి, డీఈఓ సమాచారం కోరి 45 రోజులు గడుస్తున్నా డీఈఓ జాప్యం చేస్తున్నారని భారత రాష్ట్ర సమితి అనుబంధ విద్యార్థి విభాగం బీఆర్ఎస్వీ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవినాయక్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వం, విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ స్థాయిలో ఎక్కడా లేని తీరుగా, స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని అక్షర ప్లానెట్ పాఠశాల ప్రభుత్వ గుర్తింపు లేకుండానే ప్రారంభిం చినట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో, గిరిజన తండాలలో మాయమాటలతో ప్రచారం చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మించి విద్యార్థులను అడ్మిషన్ తీసుకు న్నారని అన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న మండల కేంద్రం లోని అక్షర ప్లానెట్ పాఠశాల సీజ్ చేయాలని జూన్ 26న జిల్లా, మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా సీజ్ చేశారన్నారు. నామమాత్రపు విచారణ చేసి, పాఠశాలకు జూలై 10న తిరిగి పాఠశాల ఓపెన్ చేసుకోవడానికి అనుమతి ఇచ్చారన్నారు. ఇప్పటికైనా సదరు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని కేబీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఐసీడీఎస్ సూపర్వైజర్ సావిత్రి ఆధ్వ ర్యంలో మండలస్థాయి పోషణ మాసోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీల ఫోరం జన గామ జిల్లా అధ్యక్షులు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి హాజరై గర్భిణులు, సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయిం చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సి న జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో పటేల్ గూడెం గ్రామ సర్పంచ్ పెండ్లి దేవేంద్ర, ఎంఆర్‌వో వినయలత, ఆర్ఐ వెంకటేశ్వర్లు, స్ఫూర్తి స్పందన, ఐసీడీఎస్ సూపర్వైజర్ హంసమ్మ అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు,బాలింతలు పాల్గొనారు.

సెప్టెంబర్ 17 తెలంగాణ విద్రోహ దినంగా జరపండి

సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి బుజేంధర్

నవతెలంగాణ-పాలకుర్తి

నిజాం నిరంకుశ ఆగడాలకు వ్యతిరేకంగా తెలంగాణలో గొప్ప ఉద్యమాలు జరిగినాయని సెప్టెంబర్ 17న తెలంగాణ విద్రోహ దినంగా జరుపుకోవాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్ ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 కంటే ముందే కమ్యూనిస్టుల నాయకత్వాన నిజామును, రజాకాలను మట్టికరిపించిన చరిత్ర అని అన్నారు. జా మీను దారులైనటువంటి విసునూరు రామచంద్రారెడ్డి, ఎర్రబాడు ప్రతాపరెడ్డి మొదలగు దొరలు ఆక్రమిం చిన సుమారు 10 లక్షల ఎకరాలు భూమిని ప్రజలు పంచుకున్నారని తెలిపారు. మూడువేల గ్రామాల్లో ఎర్రజెండా రాజ్యాన్ని ఏర్పరచుకున్నారని, నిజాం రజాకార్లకు ఎదురొడ్డి పోరాడినారని, పోరాటంలో దొడ్డి కొమరయ్య. షోయబుల్లా ఖాన్. షేక్ బందగి లాంటి నాలుగు వేలకు పైగా తెలంగాణ బిడ్డలను జాగీర్దా రులు, జమీందారులు బలిగొన్నారని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశంలో ప్రపం చంలో గొప్ప చర్చాంశానియమైందని అన్నారు. 17న విద్రోహ దినంగా ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వైద్యుల తయారీ కర్మాగారంగా తెలంగాణ రాష్ట్రం

రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో 85శాతం సీట్లు స్థానికులకే : మంత్రి దయాకర్‌రావు

నవతెలంగాణ-జనగామ





రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వైద్య ఆరోగ్య విప్లవాన్ని తీసుకువచ్చారని, వైద్యుల తయారీ కర్మాగారంగా తీర్చి దిద్దుతున్నారని రాష్ట్ర పంచాయతీశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా 9 వైద్య కళాశాలలను వర్చువల్ ద్వారా సీఎం కేసీఆర్ ప్రారంభోత్సవం చేశరు. జనగామ జిల్లాలో 100సీట్లతో ఏర్పాటు చేసిన వైద్య కళాశాలను కూడా ప్రారంభించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శివలిం గయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ఒకేసారి 9 మెడికల్ కళాశాలలను ప్రారంభించి తెలంగాణ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించిందన్నారు. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో 85శాతం సీట్లు స్థానికులకే చిందేలా హైకోర్టు ద్వా రా ఉత్తర్వులను తీసుకొచ్చారన్నారు. గతంలో పేదల వై ద్యానికి కాంగ్రెస్ మొండి చేయి ఇస్తే, మన చెవిలో బిజెపి పువ్వు పెట్టిందని అన్నారు. అయినా సీఎం కేసీఆర్ ఒక విజన్ తో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. గతంలో మెడిసిన్ చదవాలంటే ఇతర రాష్ట్రాలకు పోవాల్సి వచ్చేదన్నారు. రా ష్ట్రం ఏర్పడే నాటికి కేవలం 5 మెడికల్ కాలేజీలు ఉంటే ఇప్పు డు జిల్లాకో మెడికల్ కాలేజీ స్థాపించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. వరంగల్‌లో రూ.1100 కోట్లతో అం తర్జాతీయ స్థాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణంలో ఉందన్నారు. వైద్యరంగంలో దేశంలో తెలంగాణ రాష్ట్రం మూడవ స్థానంలో ఉంటే వైద్య సేవలు అందించడంలో జనగామ తెలంగాణ రాష్ట్రంలో మూడవ స్థానాన్ని దక్కించుకుందన్నారు. అనంతరం వైద్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ మురళీకృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ హబ్‌గా తెలంగాణ... : మంత్రి ఎర్రబెల్లి

తెలంగాణ రాష్ట్రంలో వైద్య విద్యను మరింత మెరుగుపరిచి తెలంగాణను మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. జనగామ జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో పాలకుర్తి నుంచి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నాయకత్వంలో స్టేషన్‌ఘనపూర్ పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి స్థానిక ఆర్టీసీ చౌరస్తా నుండి నెహ్రూ పార్కు మీదుగా చెంపకిల్స్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత కాంగ్రెస్, ప్రస్తుత బీజేపీ పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో వైద్య పరంగా జరిగిన, జరుగుతున్న అభివృద్ధిని వివరించారు.









భూస్వాములను తరిమికొట్టిన చరిత్ర ఎర్రజెండాది : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో 3000 గ్రామాల్లో భూస్వాములను తరిమి కొట్టి సుమారు పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని జీడి సోమ నరసయ్య స్మారక స్థూపం వద్ద వారి కుటుంబ సభ్యులతో కలిసి సీపీఎం జెండాను ఆవిష్కరించి అనంతరం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిధ పోరాటంలో సుమారు 4000 మంది ప్రాణాలు కోల్పోయారని అప్పట్లో భూస్వాములు అన్ని రకాల కులస్తులతో వెట్టి చాకిరి చేయించుకున్నారన్నారు. ఈ క్రమంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దున్నేవాడిదే భూమి అనే నినాదంతో ఎర్రజెండా ఆధ్వర్యంలో కమ్యూనిస్టులు పోరాటం చేశారని తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రపంచ స్థాయి పోరాటాల్లో ఒకటిగా గుర్తింపు వచ్చింది అని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లింల పోరాటంగా వక్రీకరించేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. షేక్ బంధంగి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా ఆనాడు పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సోమసత్యం, నాయకులు తోటరాజు, సోమ నరసయ్య కుటుంబ సభ్యులు జీడి రవీందర్, జీడి సోమేశ్వర్, జీడి హరీష్, జీడి శివాజీ, ముద్దర బోయిన సంతోష్ పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : తెలంగాణ సాయుధ పోరాటాన్ని నేడు స్వార్థంతో బిజెపి వివిధ రకాలుగా ఉపయోగించుకుంటుంది. అసలైన పోరాట యోధులు, సాయిధ పోరాట వారసులు కమ్యూనిస్టులే, చరిత్రను వక్రీకరిస్తే ఖబర్దార్ అని సీపీఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. శుక్రవారం సీపీఎం మండల కమిటి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని గాంధీ సెంటర్ నుండి ర్యాలీ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య ప్రారంభించారు. వీధుల గుండా బారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ హిందూ భూస్వాములు ముస్లిం రజాకార్లు ఒక్కటై పేద రైతుల్ని చిత్రహింసలు పెడ్తుండగా అన్ని కులాల, మతాల ప్రజల్ని సాయుదులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టులు జరిపిన పోరాటం వల్ల 10లక్షల ఎకరాల భూములు పేదలు స్వాధీనం చేసుకోగలిగారు. ఆనాటి పోరాట ఘటనలకు, బీజేపీ, ఎంఐ ఎంలు మతం రంగు వేయాలని చూస్తున్నాయని, ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, గుండెబోయిన రాజు, యాతం సమ్మయ్య, నక్క యాకయ్య, వడ్లకొండ సుధాకర్, వేల్పుల పెద్ద రాములు, నల్లతీగల శీను, కాట భా స్కర్, నల్ల తీగల యాకయ్య,ఎస్కే.ఇక్బాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

తరిగొప్పుల : గ్రామాల్లో భూస్వాములను తరిమి కొట్టి సుమారు పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఎర్ర జెండాకు ఉందని సీపీఎం నాయకులు యోహాన్ అన్నారు. మండల కేంద్రంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని సీపీఎం జండాను ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. సాయుధ పోరాట త్యాగాన్ని వారి అమరత్వాన్ని ఈనాటి యువతకు తెలియజేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు చింతల బుచ్చయ్య నాయకులు, యాటిల్లి శ్రీనివాస్, ఏదునూరి నర్సయ్య, చింతల రాజు, రాజబోయిన శ్రీను, సామంతుల సంపత్,చింతల మహేందర్,మామిడాల రమేష్, కలకుంట్ల పర్షి, కే.రాజు, మేడల సమ్మయ్య, సుంకరి లచ్చి నారి తదితరులు పాల్గొన్నారు.

ముగింపు సభను జయప్రదం చేయాలి : కనకారెడ్డి

జనగామ : సెప్టెంబర్ 17న జనగామలోని కామాక్షి ఫంక్షన్ హాల్‌లో జరుగు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం కనకారెడ్డి పిలుపునిచ్చారు. ఈ ముగింపు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఐలమ్మ నగరం నుండి నల్ల నరసింహులు విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశంలోనే మహత్తరమైన ప్రజల హక్కులు సాధించినటువంటి పోరాటమన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజల హక్కుల కోసం జరిగే ఉద్యమాలకు పోరాటాలకు ప్రజలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సీపీఎం జనగామ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి, బాల్య వెంకట మల్లయ్య దూసరి నాగరాజు, నాయకులు రమావత్ మీత్య నాయక్ ధర్మ బిక్షం, దడిగ సందీప్, తేజావత్ గణేష్, వెంగల్ దాస్ కుమార్, భూనాద్రి వెంకటేష్, సుధాకర్, ఏనుగు జయరాజ్ ఎండి గౌసియా, ఎర్ర రజిత, కొన్ని శాంత, పొన్నాల ఉమా, ఎండి నాజియా, భాగ్య, భవాని, కవిత పాల్గొన్నారు.

వైద్యులు మారినా పేర్లు మారలే..?

పాత పేర్లతోనే సిబ్బంది పట్టిక

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు మారినప్పటికీ పే ర్లు మాత్రం నేటికీ మారలేదు. పాలకు ర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల పేర్లను పట్టిక రూపంలో ఏ ర్పాటు చేశారు. పట్టికలో ఉన్న వైద్యుల తర్వాత కొంతమంది వైద్యులు డిప్యూటే షన్ల పై వచ్చి వెళ్లారు. కొంతమంది బ దిలీపై వెళ్లగా మరి కొంతమంది క్రమ బద్ధీకరణలో వేరే ప్రాంతాలకు వెళ్లారు. సిహెచ్సిగా అప్గ్రేడ్ అయిన ఆసుపత్రి లో సిహెచ్సి వైద్యులతో పాటు సిబ్బం ది పేర్లు ఉండాల్సి ఉండగా పిహెచ్సిలో పనిచేసిన వైద్యుల పేర్లు పట్టికలో నేటికీ దర్శనమిస్తున్నాయి. పట్టికలో పొందుపరిచిన ఒకరిద్దరు తప్ప మిగతా వారంద రూ బదిలీపై వెళ్లగా పట్టికను తొలగించడంలో వైద్య అధికారులు నిర్లక్ష్యంగా వ్య వహరిస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు పట్టికలో ఉన్న పేర్లను చూసి ఆశ్చర్య పోతున్నారు. పట్టికలో పేర్లు ఉన్న వైద్యులు వైద్య సిబ్బంది అందుబాటులో లేరని, ఎక్కువ మొత్తంలో బదిలీలు అయినప్పటికీ పట్టికను తొలగించకపోవడం గమన ర్హం. పిహెచ్‌సి నుండి సిహెచ్సిగా అప్గ్రేడ్ అయిన ఆసుపత్రిలో సిహెచ్సి వైద్యుల తో పాటు సిబ్బంది పేర్లను పట్టికలో పొందుపరచాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్‌కు కొత్త సారధుల ఎన్నిక

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షునిగా పప్పు వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ రోజు జనగామ పట్టణంలోని రమాదేవి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సర్వసభ్య సమావేశం ప్రస్తుత అధ్యక్షులు జాన్ బన్నీ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సలహాధారు ఇనుగాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబెర్ చిర్ర ఉపేందర్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లాలోని జనగామ పట్టణ, పదమూడు మండలాల్లో గల అన్ని ప్రైవేట్ విద్య సంస్థల యజమాన్యాల జిల్లా కమిటీకి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా పప్పు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యద ర్శిగా రాపాక విజయ్, కోశాధికారిగా పిన్నిటి ఉపేందర్ రెడ్డి ఎన్నుకున్నారు. ప్రస్తుతం ప్రైవేట్ స్కూల్స్ ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించడానికి పూర్తి స్థా యిలో ప్రయత్నం చేస్తామని కొత్త కార్యవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏ.నర్సిరెడ్డి వీరమనేని వెంకటేశ్వర్ రావు, రాజేందర్ రెడ్డి, జక్కుల రవీందర్, సంజీవ రెడ్డి, కొండయ్య, భారత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారం అందించాలి

ఎంపీపీ నల్ల నాగిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

గురుకులాలతోపాటు, వసతి గృహాల్లో విద్యార్థిని, విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి ఆదేశించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని గూడూరులో గల గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ వసతి గృహాలతో పాటు గురుకుల పాఠశాలల, కళాశాలల నిర్వహణ పట్ల సీఎం కేసీఆర్ కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని పటిష్టం చేయాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు భోజనం అందించాలని ఆయన సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మనోహర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా చేపట్టిన దీక్ష శుక్రవారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ ఏబీసీడీ ఆమోదం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ చొరవ చూపాలని నెలపోగుల ఎంపీటీసీ, తెలంగాణ సాంకేతిక సేన రాష్ట్ర కార్యదర్శి గుగ్గిల నర్సయ్య డిమాండ్ చేశారు. దీక్షలో చిటూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర ప్రవీణ్ కుమార్, గడ్డం ఉదయ్ కిరణ్ కుమార్ ఎర్ర సురేశ్, గడ్డం సోమరాజు, గడ్డం అంజయ్య గట్టగల శ్రీను, నక్కపెల్లి రంచెంద్రం, గట్టగల్ల బిక్షపతి నల్ల ఉపేందర్ మాదిగ తదితరుల పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి : ఎస్ఐ

నవతెలంగాణ-లింగాలఘనపురం

గణేష్ నవరాత్రులు ఉత్సవాలకు తెలంగాణ పోలీసులు అనుమతులు తప్పనిసరి అని ఎస్ఐ ప్రవీణ్ పేర్కొన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని గణేష్ మండపాలు ఏర్పాటు చేసే భక్తులకు తెలంగాణ పోలీసులు ఏర్పాటు చేసిన వెబ్ సైట్‌లో ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకొని పర్మిషన్ తీసుకొని గణేష్ మండపాలని ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలిపారు.

కాంగ్రెస్‌ను గెలిపించే బాధ్యత మనందరిదీ

మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రజల దగ్గరికెళ్ళి వాస్తవ పరిస్థితిని వివరిస్తూ కాంగ్రెసును గెలిపించే బాధ్యత మనందరిపై ఉందని మాజీ మంత్రి, మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ కేసీఆర్‌ను ప్రజలు నమ్మరని అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర మాట్లాడుతూ రాజకీయంగా ప్రవేశం చేసిందంటే పొన్నాల, జంగా రాఘవ రెడ్డి ప్రోత్సాహంతో వచ్చానని కృతజ్ఞతలు తెలిపారు. సోనియాగాంధీ సభను అడ్డుకునేందుకు కేసీఆర్ ఎన్ని కుట్రలు పన్నినా, విజయవంతం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో లింగాజీ, జగదీష్ చంద్ర రెడ్డి, సుభాష్ రెడ్డి, కీసర దిలీప్ రెడ్డి, శివకుమార్, శిరీష్ రెడ్డి, గడ్డమీది సురేష్, కోళ్ల రవి, వెంకటేశ్వర్ రెడ్డి, అన్నెబోయిన బిక్షపతి, సింగపురం వెంకటయ్య, నాగయ్య, ఏలీయా, కొలిపాక సతీష్, ఎంపీటీసీ అల్లిబిల్లి క్రిష్ణ, ఉషా, చింత ఎల్లయ్య, ఉమ్లా నాయక్, శ్రీనివాస్, మహేందర్, రాజ్ కుమార్, వసంత్, రాజశేఖర్, రజిని, జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని...

అధికారికంగా నిర్వహించాలి : బీజేపీ

నవతెలంగాణ-నర్మెట్ట

బీజేపీ మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు అర్పిస్తూ సాగే ఈ ర్యాలీ సికింద్రాబాద్లోని పరేడ్ గ్రౌండ్ నుంచి పరకాల వరకు బైక్ ర్యాలీ జనగామ మీదుగా విచ్చేస్తున్న సందర్భంగా స్వాగతం పలకడం కోసం నర్మెట్ట బిజెపి నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది.

రఘునాథపల్లి : కిషన్ రెడ్డి చేపట్టిన బైక్ యాత్రకు శుక్రవారం జాతీయ రహదారిలో పెంబర్తి నుండి నిడుగొండ వరకు భారీ బైక్ ర్యాలీ రావడంతో కార్యకర్తలతో సందడి నెలకొంది. మండలంలోని నిడిగొండ్ల వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం కార్యకర్తలతో కలిసి ఇక్కడే భోజనం చేశారు. గంటన్నరసేపు కిషన్ రెడ్డి ఉండడంతో ఏసిపి శ్రీనివాస్ రావు, సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు రఘుపతి, ప్రవీణ్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బుర్ర నర్సయ్య గౌడ్, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ మంత్రి విజయరా మారావు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, జనగామ అధ్యక్షులు దశమంతరెడ్డి పాల్గొన్నారు.

జీపీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

జేఏసీ జిల్లా చైర్మన్ రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె కాలం నాటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కార్మిక సంఘం జేఏసీ జిల్లా చైర్మన్ రాపర్తి రాజు డిమాండ్ చే శారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల జేఏసీ జిల్లా కమిటీ సమావేశంజిల్లా కేంద్రంలో జేఏసీ జిల్లా సమావేశం పగిడిపల్లి మల్లేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో రాపర్తి రాజు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 34 రోజులపాటు గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు సమ్మె చేస్తే కార్మికుల డిమాండ్లను పరిష్కరి స్తామని మంత్రి దయాకర్ రావు ప్రభుత్వం హామీ ఇచ్చి నెల రోజులు గడిచి నప్పటికీ, డిమాండ్లను పరిష్కరించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. వెంటనే గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల డిమాండ్లను పరి ష్కరించాలని, లేనిపక్షంలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించా రు. సామాజికంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ అట్టడుగు వర్గాలు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారని ఈ రాష్ట్ర ప్రభుత్వం వీరిపై సామాజిక అంచివేత వివక్షత చూపుతోందన్నారు. ఈనెల 21వ తేదీ నుంచి మళ్లీ సమ్మెలోకి పోతున్నట్లు సమ్మె నోటీసు ఇస్తామని, 25వ తేదీలోపు సంతకాల సేకరణ, మద్దతు మద్దతు కూడకడతామన్నారు. మూడు రోజులపాటు జిల్లా కేంద్రంలో ధర్నా దీక్షలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే అక్టోబర్ ఒకటో తేదీన వేలాది మందితో హైదరాబాదులో సభా జరుపుతామన్నారు. ప్రభుత్వం స్పం దించకుంటే అక్టోబర్ 2 నుండి నిరావధిక సమ్మె కొనసాగిస్తామని హెచ్చ రించారు. ఈ సమావేశంలో జేఏసీ జిల్లా నేతలు మల్లాచారి, రామచంద్రం, నూనె ముంతల యాకన్న, రతన్ సింగ్, కుంభం రాజు, మహేందర్, సిద్దయ్య, కృష్ణ, దారావతు శ్రీను, గాదరి శ్రీను,రాము, బాల నరసయ్య, కే.కృష్ణ, సోమారపు వెంకన్న నీల శ్రీనివాస్ లింగారెడ్డి ర మేష్, యాదగిరి, కొండయ్య, సోమయ్య, భాష వెంకటేష్, సునీల్, వెంకన్న లాల్సింగు, మాన్య రవి, సత్యనారాయణ, రాములు జేపీసీ నేతలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం | సెప్టెంబర్ 16, 2023 | www.navatelangana.com

అంగన్వాడీ కేంద్రాల్లో తాళాలు ధ్వంసం - పోలీసులకు ఫిర్యాదు



నవతెలంగాణ-నర్సింహులపేట

తాళాలు పగలగొట్టిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు శుక్రవారం ఫిర్యాదు చేశారు. నిరవధిక సమ్మెతో మండలంలోని పలు గ్రామాలలో కేంద్రాల్లో సేవలు నిలిచిపోయాయి. ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా పలు సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో తాళాలు పగలగొట్టారని వారు ఆరోపించారు. పౌష్టికాహారాన్ని అందించే బాధ్యతలను ఇతర శాఖల సిబ్బందికి అప్పగించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. దీంతో అంగన్వాడీ టీచర్లు, ఆయాల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని అంగన్వాడి యూనియన్ మండల నాయకులు సంపేట లలిత, వేముల శ్రావణి, దప్పుకాటి చంద్రకళ లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

గీత కార్మికులకు సేఫ్టీ మోకులు, మోటార్ బైకులు ఇవ్వాలి

గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గునిగంటి మోహన్



నవతెలంగాణ-చిన్నగూడూరు

గీత కార్మికులకు సేఫ్టీ మోకులు, మోటార్ బైకులు అందించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గునిగంటి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో హలో గీత అన్న చలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎస్సీలకు దళిత బందు, యాదవులకు గొర్లు, సబ్బండ కులాలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేయడం సంతోషమేనని అన్నారు. కానీ గీతా కార్మికులకు ఏమి ఇవ్వలేదని గీతా కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గీతన్నలకు గీతన్న బంధు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ ఉపాధ్యక్షులు కొమురెల్లి, మండల అధ్యక్షులు శ్రీను, కార్యదర్శి వెంకన్న, బీసీ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కృష్ణ, గోప మండల అధ్యక్షులు శ్రీను, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్, నరసయ్య, వీరన్న, చంద్రయ్య, బిక్షం, మల్లేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు



నవతెలంగాణ-మహబూబాబాద్

సమగ్ర శిక్ష కాంట్రాక్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘము రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ప్రభుత్వాన్ని కోరారు. గత పక్షం రోజుల నుండి మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు శంతన్ రామరాజు సంఘీభావం ప్రకటించారు. తమ సమ స్యలను పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కిస్తోందంటూ ఉరి తాళ్లతో ఉరి వేసుకొన్నట్లుగా నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ గత పదిహేనేళ్లుగా చాలీచాలని జీతాలతో సమగ్ర శిక్ష ఉద్యోగులు దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా కాంట్రాక్టు ఉద్యోగులంతా చేయిచేయి కలిపి తమ హక్కుల సాధనలో కలిసి నడవాలని, కాంట్రాక్టు ఉద్యోగులు చేసే న్యాయమైన డిమాండ్లకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ-జేఏసీ మానుకోట జిల్లా అధ్యక్షులు మహంకాళీ వీరన్న, జనరల్ సెక్రెటరీ భానోతు రవి, భిక్షపతి, గణేష్, ఖాదర్, కేజీబీవీ మంజుల, విజయ, సునీల్, మెసెంజర్ సైదులు, దర్గయ్య, మోడల్ స్కూల్స్ గర్ల్స్ హాస్టల్ నాన్ టీచింగ్ స్టాఫ్ వసంత, రేణుక వివిధ మండలాల ఎస్ఎస్ఏ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

67వ ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ ప్రారంభం



నవతెలంగాణ-ఇనుగుర్తి

స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 67వ ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రాజేందర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులు ఎంపిటిసి రజిత శ్రీనివాస్, పాఠశాల శాశ్వతదాతలు దేవేందర్ పాల్గొన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ గ్రామం క్రీడలకు పుట్టినిల్లని, ఎందరో క్రీడాకారులు గ్రామం నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి వివిధ ఉద్యోగాలలో స్థిరపడ్డారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని, జిల్లా రాష్ట్ర స్థాయిలో రాంచి మండలానికి పేరు తేవాలన్నారు. మండల క్రీడా కన్వీనర్ కొమ్ము రాజేందర్ మాట్లాడుతూ ఈ క్రీడలలో మండల మూలల నుండి 200 మంది క్రీడాకారులు కబడ్డీ, వాలీబాల్ ఖో-ఖో 14, 17 సంవత్సరాల విభాగాలలో పాల్గొన్నారని, ఎంపికైన క్రీడాకారులు, ఈనెల 24న కేసముద్రం మండలంలో జరిగే జోనల్ స్థాయి క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి కుమార్ పింగిలి శ్రీనివాస్, మౌంటెన్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చెడుపల్లి ఐలయ్య, మహబూబాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బిక్షపతి, చాంద్ పాషా, హరినాథ్, పాఠశాల ఉపాధ్యాయులు క్రీడ అభిమానులు పాల్గొన్నారు.

దళిత బంధు, గృహలక్ష్మి పథకాలు సంపన్న వర్గాలకేనా..?

బీఆర్ఎస్ నాయకులు దాసరి ప్రకాష్

నవతెలంగాణ-ఇనుగుర్తి

దళిత బంధు, గృహలక్ష్మిపథకాలు సంపన్న వర్గాలకే ఎమ్మెల్యే ఇస్తున్నారని మహబూబాబాద్ ఉద్యమకారుడు బీఆర్ఎస్ జిల్లా నాయకులు దాసరి ప్రకాష్ అన్నారు. శుక్రవారం నాడు చిన్న నాగారంలోని దళితవాడలో నిర్వహించిన విలేకరు లా సమావేశంలో మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ఏర్పడ్డ తెలంగాణలో దళితులు, గిరిజనులు, బీసీ, మైనారిటీ ప్రజలకు తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదల అభివృద్ధికి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే కొంతమంది నాయకులు ఆ పథకాలకు తూట్లు పొడుస్తూ తమ అనుచరులకు, సంపన్న వర్గాలకే ఎమ్మెల్యే చేత మంజూరి చేస్తూ పేదల బాగోగులను పట్టించుకోవడంలేదని, మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని చూస్తున్న క్రమంలో పేదలను పట్టించుకోవట్లేదని తీవ్రంగా విమర్శించారు. చిన్ననాగారం గ్రామ ఉప సర్పంచ్ మద్దెల సైదమ్మ కరుణాకర్, వార్డు సభ్యులు చెడుపాక సుజాత మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మా గ్రామంలో పర్యటించి గ్రామంలో ఎంతోమంది నిరుపేదలు ఇల్లు లేక పెన్షన్ రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించి అసలైన నిరుపేదలకు దళిత, బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలు మంజూరు చేయాలని లేనిచో గ్రామంలో బీఆర్ఎస్ కనుమరుగు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ బత్తిని యాదగిరి, నాయకులుబైరు వెంకన్న, చెడుపాక వెంకన్న, గుండ్ల యాకయ్య, సోషల్ మీడియా ఇన్చార్జ్ బైరు వినయ్, గుర్రం రాజేష్, బత్తిని ఐలయ్య, వెంకన్న, కముటం యాదగిరి, సాయి మాల్, వెంకన్న, కముటం సూరయ్య, చెడుపాక కార్తీక్,కముటం రాంబాబు, మహంకాల వెంకన్న, చెడుపాక సరేష్, రాజమ్మ గడ్డం కళమ్మ, ఐలమ్మ పాల్గొన్నారు.

బీజేపీ ఓడించి దేశాన్ని రక్షించుకోవాలి

కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-మహబూబాబాద్

10ఏండ్లలో బీజేపీ అనుసరించిన మనువాద విధానాల ఫలితంగా దళితుల్లో అభద్రత పెరిగిందని బీజేపీని ఓడించి దేశాన్ని రక్షించుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు యనమల కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులకు ఏమాత్రం రక్షణ లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు బీఆర్ఎస్ బంధుగా మార్చిందని చెప్పారు. దళితబంధు ఎమ్మెల్యేల ద్వారా అమలు చేయడం వల్ల అర్హులకు అన్యాయం జరుగుతుందని, పారదర్శకంగా గ్రామ సభలు పెట్టి లాటరీ ద్వారా ఎంపిక చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఢిల్లీ, కేరళ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మాదిరిగా 300 ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. సెప్టెంబర్ 10నుండి గ్రామాల్లో సర్వేలు, సెప్టెంబర్ 20 నుండి 25మధ్య మండల విద్యుత్ ఆఫీసుల వద్ద ధర్నాలు సెప్టెంబర్29న జిల్లా విద్యుత్ ఆఫీసుల వద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు చెప్పారు. కెవిపిఎస్ ఏర్పడి25ఏండ్లు నిండుతున్న సందర్భంగా అక్టోబర్ 2నుండి9వరకు కెవిపిఎస్ ఆవిర్భావ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో కేవిపియస్ జిల్లాప్రదాన కార్యదర్శి డి.రామ్మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, చీపిరి యాకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు మచ్చ వెంకన్న, కురంది సురేష్, నూనె శ్రీనివాస్, చుక్క అశోక్, ప్రశాంత్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత చేప పిల్లల పంపిణీ

నవతెలంగాణ-నర్సింహులపేట

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీకి మండలంలోని సహాయ మత్స్యశాఖ అధికారి శ్రీనివాస్ వివిధ గ్రామాలలో శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలోని ముంగిమడుగు, నర్సింహులపేట, రామన్నగూడెం, కొమ్ములవంచ, పడమటి గూడెం, పెద్దనాగారం తదితర గ్రామాలలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో 2 లక్షల 70 వేలు మత్స్యకారులకు పంపిణీ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చెరువులు, కుంటలు నిండుకుండలా మారడంతో వీలైనంత ఎక్కువ మొత్తంలో చేప పిల్లల విడుదలకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీంతో మత్స్యకార జీవితంలో వెలుగులు నిండానున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మంద వెంకన్న, గంగరబోయిన వెంకన్న, వివిధ గ్రామాల మత్స్యకారులు, మత్స్యశాఖ అధికారులు విష్ణు, శ్రీపతి పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు అండగా సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబాబాద్

అన్ని వర్గాల ప్రజలకు సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 20 మంది లబ్ధిదారులకు 4,71,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనంతరం కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు రాజీనామా చేసి 30 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని వారందరినీ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే : సీపీఎం







నవతెలంగాణ-కురవి

వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా, దున్నేవారికే భూమి కోసం సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన ఘన చరిత్ర కమ్యూనిస్టులదేనని, దీనికి కుల విద్వేషాలను రెచ్చగొడుతూ మత రంగు పూయడానికి భారతీయ జనతా పార్టీ చేసే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్ట్) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఎం మండల కమిటి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను పురస్కరించుకొని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశం ఎస్ఎల్. కె మాల్సూర్ అధ్యక్షతన జరుగ గా శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1946 నుండి 1951 వరకు సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రపంచ స్థాయి పోరాటాలలో ఒకటిగా గుర్తింపు వచ్చిందని ఆయన అన్నారు. ఆనాటి పోరాట ఘటనలకు, భారతీయ జనతా పార్టీ మతం రంగు వేయాలని చూస్తుందని, వాటిని ఆపేసి, ఈ ప్రాంత ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం పై శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు. కమ్యూనిస్టుల పోరాటం ద్వారానే ప్రజలు స్వేచ్ఛగా తిరగుతున్నరని, వ్యవసాయం సాగు చేసుకుంటున్న భూములకు సాధించుకొగలిగరన్నారు. ఎర్రజెండా పోరాట ఫలితంగా నేడు ప్రజలు హక్కులు సాధించుకున్నారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ,వర్గ సభ్యులు ఆకుల రాజు, మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య, నాయకులు నల్లపు సుధాకర్,ఆమెడ నాగయ్య, పిట్టల వెంకన్న, ఎస్. డి ఖాజా పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెకు సంఘీభావం

మండల కేంద్రంలోని ఐదు రోజులుగా కొనసాగుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మెకు సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శిసాదుల శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకులు రాజులు పాల్గొని దీక్షకు మద్దతుగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లు అద్దె భవనంలో కొనసాగుతున్నాయని ప్రభుత్వం స్పందించి పక్క భావనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మల్లెడి కోటయ్య, మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు సరోజ,తార, జ్యోతి,వనజ,మలికాంబ, సీపీఎం మండల నాయకులు తిరుపతయ్య,షేక్ మల్సూర్, నల్లపు సుధాకర్,జంగం ఉప్పలయ్య,కడియంసత్యం, సయ్యద్‌ఖాజా, మంగమ్మ, పద్మ, సరోజ, విజయ, సుక్కమ్మ పాల్గొన్నారు.

మరిపెడ : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలు అందించిన స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు బలోపేతం చేయాలని భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం మరిపెడ మండలం రాంపురం గ్రామంలో తెలంగాణ సాయిధ పోరాటాల వారోత్సవాల సందర్భంగా సభ నిర్వహించారు. అనంతరం కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాక విముక్తి కోసం నాడు సాగిన వీర తెలంగాణ రైతాంగ పోరాటం కమ్యూనిస్టు నాయకత్వంలో జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వలస కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర కమిటీ సభ్యులు బొడ్డు వెంకన్న, భవన నిర్మాణ కార్మికులు సిఐటియు నాయకులు పసుపులేటి యాదగిరి, చింత వెంకన్న, ఇస్తారి శ్రీను, పొడుపుగంటి వెంకన్న, పరుశురాములు, రాములు పాల్గొన్నారు.

పోరాటంతోనే నాటి తెలంగాణలో విలీనం :

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

కమ్యూనిస్టుల రైతాంగ సాయుధ పోరాటంతోనే నాటి దొరల భూస్వాముల్య రజాకారుల దాస్టికాల నుండి పేద ప్రజలకు విముక్తి కలిగించి తెలంగాణ ప్రాంతం దేశంలో విలీనమైందని జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. సీపీఐ మరిపెడ మండల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 75 వ వార్షికోత్సవాల సభ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సాగిన మహోత్తర పోరాటానికి నాయకత్వం వహించింది సీపీఐ అని అన్నారు. ఈ కార్యక మంలో సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, అబ్దుల్ రషీద్, పోలేపాకవెంకన్న, నారాయణ, అంజి వెంకన్న, కార్తీక్, వెంకటేష్, రమేష్, పి.వెంకన్న పాల్గొన్నారు.

అంగన్వాడీల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి









నవతెలంగాణ-మరిపెడ

అంగన్వాడీ టీచర్లు అండ్ వర్కర్లు న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తమ మొండి వైఖరిని విడనాడి సానుకూల నిర్ణయం తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మరిపెడ మండల కేంద్రం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందర గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న అంగన్వాడీ వర్కర్స్ నిరవధిక సమ్మెకు సీపీఐ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్, పోలేపాక వెంకన్న, మరిపెడ మండల అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి నీల, చిన్నగుడూరు అధ్యక్షురాలు సులోచన, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి వెంకటరత్నం, దంతాలపల్లి అధ్యక్షురాలు రమ, కార్యదర్శి మంగమ్మ కోశాధికారి మంజుల,నర్సింహులపేట మండల అధ్యక్షురాలు లలిత, కార్యదర్శి సరిత, కోశాధికారి కవిత, సిఐటియు నాయకులు నందిపాటి వెంకన్న, పుష్ప, ఉమా, రేణుక, రాములమ్మ పాల్గొన్నారు.

నెల్లికుదురు : అంగన్వాడీ సమస్యలను తక్షణమే పరిష్కరించి వారిపై వేధింపులను ఆపాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ సారధి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొమరకుంట్ల నాగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మానవహారం చేసి అనంతరం ర్యాలీగా బయలుదేరి ఎంపీడీవో శేషాద్రికి వినతి పత్రాన్ని అందజేసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలని ఈనెల 11వ తేదీ నుండి సమ్మె చేస్తున్న సందర్భంలో మండల కేంద్రంలో మానవహారం, ర్యాలీ నిర్వహించి స్థానిక ఎంపీడీవో కార్యాలయం వరకు వెళ్లి ఎంపీడీవో శేషాద్రికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి మండల అధ్యక్షులు వరిపల్లి వెంకన్న, సిఐటియు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు స్నేహబిందు, వెంకట్, వెకటనర్సమ్మ, వనం మంగ, వీరలక్ష్మి మంజుల, ఎల్లమ్మ, జ్యోతి, లక్ష్మినరసింహ, పద్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మరిపెడ పట్టణ కేంద్రంలో ఐదవ రోజు తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మెకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 48 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వెట్టిచాకిరి చేస్తున్న ప్రభుత్వాలు వారిని నేటిగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం సిగ్గుసేట అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, సిఐటియు నాయకులు దుండి వీరన్న, నందిపాటి వెంకన్న, కొండ బాణాల రాజన్న అధ్యక్షురాలు మంద పుష్ప, ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల జ్యోతి, నాయకురాలు అనబత్తుల రేణుక, గుమ్మడి కళమ్మ, సింతోజ్ లక్ష్మి, ముదిరెడ్డి శ్రీలత, తదితరులు ఉన్నారు.

గూడూరు : అంగన్వాడి కేంద్రాలపై ప్రభుత్వం చేపడుతున్న దాడులను వ్యతిరేకించండనీ ఐసిడిఎస్ గూడూరు ప్రాజెక్టు మండల అధ్యక్షురాలు తిరుపతమ్మ అన్నారు అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 5వ రోజుకు చేరింది.ఈ సందర్భంగా తిరుపతమ్మ మాట్లాడుతూ సమ్మెను చేస్తున్న వారిని చర్చలకు పిలవకుండా సమ్మెలో కూర్చున్న అంగన్వాడి టీచర్ల సెంటర్లను తాళాలు పగుల కొట్టి దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారు.ఈసమ్మెలో ప్రాజెక్టు నాయకులు రఫియా బేగం, ముత్యం స్వరూప,మంజుల,పారిజాతం, ఉమా, సమ్మక్క, రజిని, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పెద్దవంగర : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ గత కొన్ని రోజులుగా నిరవధిక సమ్మె బాట పట్టారు. ఇదిలా ఉండగా శుక్రవారం మండల పరిధిలోని దాదాపుగా అన్ని గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల తాళాలను అధికారులు పగులగొట్టారు. ఒకవైపు ముందస్తు సమాచారం ఇచ్చి, సమ్మె చేస్తుండగా అధికారులు తాళాలు పగలగొట్టడం సరికాదని అంగన్వాడీ టీచర్లు పేర్కొంటున్నారు. దీనిని నిరసిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ కుమారస్వామికి అంగన్వాడీ యూనియన్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, వర్కర్స్ యూనియన్ నాయకులు మంజుల, ఝాన్సీ, సంధ్యారాణి, యాకలక్ష్మీ రేణుక, రాజేశ్వరి, అంబిక, ఇందిరా, సరళ, చక్రి, బడి, యాకమ్మ, సరిత పాల్గొన్నారు.

గార్ల : మారుమూల ప్రాంతాల్లో అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకవెళ్తూ అనునిత్యము అన్ని విధాలుగా ప్రజలతో మమేకమై సేవలను అందిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని తెలంగాణ గిరిజన లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీల ఐక్యవేదిక,ప్రభుత్వ ఆరోగ్య సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ కోరారు.అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో జరుగుతున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉద్యోగ సంఘాల నాయకులు శివ నాయక్, వీరు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, బోజ్యా నాయక్, చిన్న శివా, బిఎస్‌పి నాయకులు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి, హతిరం, రాజశేఖర్, తెరాస నాయకులు సాయి కుమార్, ఎస్ కే పాషా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నరసింహులపేట : అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల రాష్ట్రవ్యాప్తంగా 5 రోజుల సమ్మెలో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులకు గత ఎనిమిది సంవత్సరాలుగా పెండింగులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి చిర్రా సతీష్, రామకృష్ణ, అనిల్, రమేష్, అంగన్వాడి కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉద్యోగుల మండల అధ్యక్షురాలు లలిత, సరోజన, శ్రావణి, విమల, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

నవతెలంగాణ-పెద్దవంగర

పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని అవుతాపురానికి చెందిన తాండాల సలేంద్ర (55) మృతి చెందగా పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామానికి చెందిన శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ వారికి గణేష్ నవరాత్రి ఉత్సవాల కోసం రూ. 12 వేలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెరబోయిన రవి, ప్రధాన కార్యదర్శి చాట్ల లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి, సుధాకర్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కాసోజు సోమాచారి, యూత్ అధ్యక్షుడు చిలుక అరవింద్, ఉపాధ్యక్షుడు మహంకాళి నవీన్, కోశాధికారి గద్దల శోభన్ పాల్గొన్నారు.

విద్యార్థులలో సృజనాత్మకతకు మెరుగులు దిద్దాలి

నవతెలంగాణ-కురవి

విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతకు మెరుగులుదిద్దడం ద్వారా వారిలో ప్రతిభను పెంచవచ్చని సత్యసాయిసేవాసమితి మండలకన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. కురవి జిల్లాపరిషత్ సెకండరీపాఠశాలలో శుక్రవారం సత్య సాయిసేవాసమితి ఆధ్వర్యంలో మండలస్థాయి వ్యాసరచనపోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలస్థాయిలో విజేతలను, జిల్లాస్థాయిపోటీలకు పంపిస్తామని, అక్కడ విజేతలను రాష్ట్రస్థాయికి పంపి విజేతలకు పుట్టపర్తిలో బహుమతి ప్రధానోత్సవం ఉంటుందన్నారు. 'సమయం వృథా చేస్తే జీవితం కూడా వృథా' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి మండల కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్, హెచ్ఎం ఎండి వహీద్, సత్యసాయి సేవాసమితి బాధ్యులు వేమిశెట్టి సంతోష్, ఉపాధ్యాయులు వెంకన్న,జి.కిష్టు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం మానుకోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-బయ్యారం

నూతనంగా కాంగ్రెస్ మండలాధ్యక్షులను నియమిస్తూ అధిష్టానం నుంచి ఎలాంటి సమాచారం లేకపోయినా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎంపీటీసీ మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి మోహన్ జీ, జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ రాము నాయాక్ మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్యకర్తలు, మండల నాయకులు మాజీ మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, సొసైటీ డైరెక్టర్లు, వార్డు మెంబర్లు ఎవరికి తెలియకుండా ఏవిధంగా ప్రకటించుకుంటారని, మరి ఎవరికి వారే మండల అధ్యక్షులుగా ప్రకటించుకుంటూ పోతే పార్టీ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు సమీరా నిర్మలరెడ్డి, సర్పంచ్ కారం భాస్కర్, చాట్ల సంపత్, తమ్మిశెట్టి రాందాస్, దూదిమెట్ల మోహన్రావు, సుధాకర్, ఉపేందర్, వెంకట్ చారి, జయక్క, ఎర్రిపోతుల మధుకర్ రాజు, భీమ నాయక్, సాగర్, జంపన్న, రామయ్య, చింత లక్ష్మీనారాయణ, భీముడు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే అనర్థాలు తప్పవు : ఎస్ఐ నగేష్

నవతెలంగాణ-కొత్తగూడ

మద్యం తాగి వాహనాలు నడిపితే అనర్థాలు తప్పవని కొత్తగూడ ఎస్ఐ సీహెచ్ నగేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్ర పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వ్యక్తులకు తాగి వాహనాలు నడిపితే కలిగే నష్టాల గూర్చి వివరించారు. మద్యం తాగి వాహనాలు నడిపి ఇతరుల మరణాలకు కారణం కారాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, పెండింగ్ చలాన్లు, హెల్మెట్ ధారణ, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. పోలీసులు చేసే వాహన తనిఖీలు కేవలం ప్రజల ప్రాణరక్షణ కోసమేనన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మద్యంసేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగు తున్నాయని అన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎంపీడీవో భారతి

నవతెలంగాణ-నర్సింహులపేట

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతీ శుక్రవారం అందరూ డ్రైడే పాటించాలని ఎంపీడీవో భారతి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో వార్డుల్లో ఆమె పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ వుంటుందని, వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. రోడ్లు, కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, ఎంపిఓ సోమ్లాల్, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, వైద్యాధికారి అన్వేష్, ఏఎన్ఎంలు ప్రసన్న కుమారి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పటిష్టంగా చేపడుతున్నాం : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటర్ల జాబితాను పటిష్టంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ శశాంక నివేదించారు. శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో ఓటర్ల జాబితా రూపకల్పన పై చీఫ్ రిటర్నింగ్ అధికారి బి.బాల మాయాదేవి జిల్లా కలెక్టర్ శశాంక, ఎన్నికల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఓటర్ల జాబితా నిర్వహణ తీరును ఓటర్ల జాబితా పరిశీలకులకు సమగ్రంగా వివరించారు. జిల్లాలో 539 పోలింగ్ కేంద్రాలలో 4,57,132 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల ఓటర్లు 12338 ఉన్నారని, పి.డబ్ల్యూ.డి ఓటర్లు 8,207 మంది ఉన్నట్లు చెప్పారు. వ్యవసాయ పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి ఓటర్లు తొలగించడం లేదన్నారు. థర్డ్ జెండర్, హైరిస్క్ మహిళ మండలి సభ్యులకు సమావేశాలు ఏర్పాటు చేసి ఓటుహక్కు నమోదు చేస్తున్నామన్నారు. ఓటరు జాబితా పరిశీలకులు బాల మాయాదేవి మాట్లాడుతూ మృతుల ఓటర్ల పై దృష్టి పెట్టాలని వాస్తవ సమాచారంతోనే తొలగించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అలివేలు, నరసింహారావు, స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, సహాయ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన ఉండాలి : డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రకృతి వైపరీత్యాలు వర్షాలు వరదలపై వైద్య అధికారులకు సిబ్బందికి అవగాహన ఉండాలని మహబూబాబాద్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అంబరీష అన్నారు. శుక్రవారం ఐఎంఏ హాల్ మహబూబాబాద్‌లో నేషనల్ ప్రోగ్రాం ఫర్ క్లైమేట్ చేంజ్, హుమెన్ హెల్త్, ప్రోగ్రాముని శిక్షణ శిబిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్ మాట్లాడుతూ జిల్లాలోని వైద్యాధికారులు, స్టాఫ్ నర్స్ ఎన్సీడీ, వరదల ప్రభావాలు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, కెవి రాజు డిపిఓ, రుక్మొద్దీన్, వైద్యాధికారులు జిల్లాలోని స్టాఫ్‌నర్స్‌లు పాల్గొన్నారు.

కుమ్మరికుంట్లలో వృద్ధురాలు దారుణ హత్య

నవతెలంగాణ-దంతాలపల్లి

మద్యానికి బానిసైన ఓ భర్త మద్యం మత్తులో భార్యను హతమార్చిన ఘటన దంతలపల్లి మండలంలోని కుమ్మరికుంట్లలో శుక్రవారం జరిగింది.తొర్రూరు సిఐ సత్యనారాయణ, ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన తండాకు చెందినసత్యం కొంతకాలంగామద్యానికి బానిసైయ్యాడు. గ్రామంలో బెల్టు షాపుల్లో మద్యం ఇవ్వరాదని భార్య రంగమ్మ బెల్టు షాపు యజమానులకు చెప్పడంతో సత్యంకు అందుబాటులో మద్యం మందు దొరకకపోవడంతో గురువారం అర్ధరాత్రి భార్యతో గొడవ పడి భార్య రంగమ్మ (60)ను ఇనుప సుత్తెతో తలపై కొట్టడంతో అక్కడి అక్కడే మృతి చెందింది. పోలీసులు వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలుకు ఇద్దరు కుమారులు హైదరాబాదులో నివసిస్తున్నారు. పెద్దకుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ, ఎస్సై తెలిపారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూని యర్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ భూపాలపల్లి జిల్లా నోడల్ అధికారి దేవరాజం అధ్యక్షతన ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహిం చారు. ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, సర్పంచ్ సుంకరి సత్యనారాయణ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలలో వసతులు,మౌలిక సౌకర్యాలు విని యోగించుకుని విద్యార్థులు ఉన్నతంగా చదువుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ సమయపాలన, తదితరవి అలవర్చుకోవాలన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో ముగిసిన ఎస్జీఎఫ్ఐ క్రీడల ఎంపికలు

నవతెలంగాణ-గణపురం



మండలస్థాయి ఎస్జీఎఫ్ఐ క్రీడల ఎంపికలు శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల విద్యాధికారి, ఎస్జీఎఫ్ చైర్మన్ చిలివేరు సురేందర్ అధ్యక్షతన పూర్తయ్యాయి. మండలం లోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల క్రీడాకారులు సుమారు 400మంది పాల్గొన్నారు. అండర్ 14, అండర్ 17 బాల బాలికల విభాగాల్లో కబడ్డీ , ఖోఖో, వాలీబాల్ క్రీడాంశాల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను జోనల్‌స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు క్రీడల కన్వీనర్ కె సరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భరత్ కుమార్, మండలం లోని పీఈటీలు రియాజ్ , సజన, మమత, అంజద్ ఖాన్, నిరంజన్ రెడ్డి, మోహన్, సాయికిరణ్, సుకన్య, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్షలు ప్రశాంతం

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష 2023 సజవుగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ భావేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఉదయం పేపర్ - 1కు 1421 అభ్యర్థులు పరీక్షకు నమోదు చేసుకోగా 1156మంది అభ్యర్థులు హాజరు కాగా 265 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. 81.35శాతం హాజరైనట్టు తెలిపారు. మధ్యాహ్నం పేపర్ -2 పరీక్షకుగాను 1178మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా 1107 అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని, 71మంది గైర్హాజరైనట్లు తెలిపారు. 93.97శాతం హాజరు నమోదైందని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పరీక్ష దిగ్విజయంగా పూర్తి చేసినుట్టు తెలిపారు.

టెట్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల టెట్ పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి తనిఖీ చేసి పరీక్ష నిర్వహణను పరిశీలించారు. జిల్లాలోని 8 పరీక్ష కేంద్రాలలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష 2023 సజవుగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉదయం పేపర్ - 1కు 1892 అభ్యర్థులు పరీక్షకు నమోదు చేసుకోసుకోగా 1641 అభ్యర్థులు హాజరు కాగా 251 అభ్యర్థులు గైర్హాజరు కాగా 86.7శాతం హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం పేపర్ -2 పరీక్షకు 1295 అభ్యర్థులు నమోదు చేసుకోగా 1212 అభ్యర్థులు హాజరు కాగా 83 మంది గైర్హాజరైరు కాగా 93.5 శాతం హాజరైనట్లు తెలిపారు.

స్వచ్ఛతా హీ సేవా గోడపత్రిక ఆవిష్కరణ

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమాన్ని అని గ్రామ పంచాయతీల్లో 15 రోజుల పాలు నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య పనులలో భాగంగా ప్లాస్టిక్, మురుగు నీరుకాలువలు, రోడ్లు, మంచినీటి బావులు, మంచినీటి నాళాల వద్ద మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నాగ పద్మజ, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ములుగు ఎంపీడీవో ఇక్బాల్, ఏపీవో రాజు, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ నిషా పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి ఏబీహెచ్ఏ ఓపెన్ చేయాలి

డీఎంహెచ్ఓ అప్పయ్య

నవతెలంగాణ- ములుగు



ఐదు సంవత్సరాలు పైబడిన గ్రామస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికి ఏబిహెచ్ఏ(ఆయుష్మాన్ భవ హెల్త్ అకౌంట్)ను ఓపెన్ చేయాలని డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాల యంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆశా కార్యకర్తలకు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ అప్పయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య సేవల పట్ల అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంను ఈనెల 17 నుండి 31వ తేదీలోగా పూర్తి చేయాలని, ప్రతి శనివారం ఆరోగ్య సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్(అసంక్రమిత వ్యాధులు) డాక్టర్ వెంకటేశ్వరరావు, సైకియాట్రిస్ట్ డాక్టర్ అమృత, డీపీఎన్‌హెచ్ఓ శకుంతల, శిక్షకులు యాకమ్మ, లక్ష్మి, గౌరీ, కార్యాలయ సిబ్బంది, డెమో తిరుపతయ్య, సీహెచ్ఓ దుర్గారావు, సంపత్రావు హెచ్ఈ సంపత్, సిబ్బంది పాల్గొన్నారు.

సేఫ్టీ మోకులు, బైకులు ఇవ్వాలి : కేజీకేఎస్

నవతెలంగాణ-గణపురం



ప్రమాదాల నివారణ కోసం కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకులు, బైకులు ఇవ్వాలని కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి గోపి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సంఘం జిల్లా కార్య దర్శి బత్తిని శివశంకర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గోపి మాట్లాడారు. కల్లుగీత వృత్తికి ప్రభుత్వ ఆదరణ లేకపోవటం వల్ల రోజు రోజుకు తగ్గిపోతున్నదన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న గీత వృత్తి అంతరించిపోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. గీత వృత్తిని ఆధునికరించి అన్ని జిల్లా కేంద్రాలలో నీరా తాటి ఉత్పత్తుల కేంద్రాలను నెలకొల్పి గీత వృత్తి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు. శాస్త్రజ్ఞుల ద్వారా పరిశోధన చేసి పొట, తాటి ఈత వనాలను పెంచాలని ప్రతి గ్రామానికి చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి కొనివ్వాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల పింఛన్ రూ.5 వేలకు పెంచాలని కోరారు. గీతకార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22న హైదరాబాద్‌లో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్, ఎంపీటీసీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో హలో గీతన్న చలో హైదరాబాద్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మామిండ్ల వెంకటేశ్వర్లు గౌడ్ సీనియర్ పాత్రికేయులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, లాదెళ్ల సమ్మయ్య గౌడ్ అరెల్లి శంకర్ గౌడ్, ఆరెల్లి రాజు గౌడ్, మామిళ్ళ రవీందర్ గౌడ్, తాళ్లపల్లి గోవర్ధన్, మార్క చిన్న మొగిలిగౌడ్, మహేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికే మణిహారంగా...

విద్య, వైద్య సదుపాయాలు అభివృద్ధి చేస్తున్నాం..

850 నుంచి 3699కి పెరిగిన ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు

మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-భూపాలపల్లి

దేశానికే మణిహారంగా తెలంగాణలో ప్రభుత్వ విద్య, వైద్య సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని, రాష్ట్ర వైద్య విద్యలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన నూతన అధ్యాయానికి నాంది పలికామని రాష్ట్ర మహిళా, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి నూతనంగా నిర్మించిన 9 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో విద్యా బోధనా తరగతులను ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, సీఎం శాంతికుమారి, వైద్యశాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ ఇతర ఉన్నతాధికారులతో కలిసి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జిల్లా కళాశాల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ... 57 ఏండ్ల ఉమ్మడి పాలనలో తెలంగాణ ప్రాంతంలో 3 ప్రభుత్వ వైద్య కళాశాలలు మాత్రమే ప్రారంభమయ్యాయని, గత 9ఏండ్లలో 21 ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రారంభించినట్టు తెలిపారు. రాష్ట్రంలో నూతన వైద్య కళాశాలల ఏర్పాటుతో ఇతర దేశాలకు వెళ్లి అభ్యసించాల్సిన దుస్థితి తప్పిందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 2850 ఎంబీబీఎస్ సీట్లు ప్రస్తుతం 8515 సీట్లకు పెరిగాయని తెలిపారు. జిల్లాలో వైద్య కళాశాలతో పాటు నర్సింగ్ కళాశాలలు , పారా మెడికల్ కళాశాలలో ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భూపాలపల్లి ప్రాంతంలో వైద్య కళాశాల సకాలంలో అందుబాటులోకి తెచ్చిన ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. భూపాలపల్లి మెడికల్ కళాశాలలో 100 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయని, మొదటి దఫాలో 95 సీట్లు విద్యార్థులకు కేటాయించామని, మిగిలినవి తొరలో భర్తీ కానున్నాయని అన్నారు. విద్యార్థులకు వసతి సౌకర్యం కోసం సింగరేణి క్వాటర్స్ లో పూర్తీ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ .... భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అన్ని రకాల స్పెషలిస్టులు అందుబాటులో ఉన్నారని అన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ జక్కుల శ్రీహర్షిని, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, ప్రజా ప్రతినిధులు, భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజు దేవుడే, డీఎంహెచ్ఓ శ్రీరామ్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం



తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆద ర్శంగా నిలిచాయని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నా రు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో కృతజ్ఞతగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యేతో కలిసి మంత్రి మాట్లాడారు. గతేడాది ఎనిమిది కాలే జీలు ప్రారంభించుకుంటే, ఈ ఏడాది మరో 9 కాలేజీలు ప్రారంభించుకున్నామన్నారు. భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రిని 350 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చినప్పుడు ఎం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు అయ్యాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ కార్పొరేట్ వైద్యం నేడు భూ పాలపల్లిలో అందుతుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు

మెడికల్ హబ్ గా భూపాలపల్లి : ఎమ్మెల్యే



మెడికల్ హబ్‌గా భూపాలపల్లి తయారైందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి జిల్లాస్థాయికి ఎదిగిందన్నారు. భూపాలపల్లిలో నాడు ఎన్నికల సమయంలో నేను ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా నెరవేర్చినట్టు తెలిపారు. సింగరేణి కార్మికులకు డబుల్ బెడ్ రూం 1000 క్వార్టర్స్ తో రామప్ప కాలనీ నిర్మించామన్నారు. జెడ్పీ చైర్మన్‌లు జక్కు హర్షిణీ, పుట్ట మధు, వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ వాసుదే వారెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతి రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల డిమాండ్లు నెరవేర్చాలి

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం

నవతెలంగాణ -మహాముత్తారం



అంగన్‌వాడీల డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెకు పొలం రాజేందర్ మద్దతు తెలిపి మాట్లాడారు. అనేక దఫాలుగా అంగన్వాడీలు వినతుల రూపంలో ప్రభుత్వానికి తెలియజేసినా సమస్యలను పరిష్క రించ డంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. దీంతో సమ్మె నోటీసు ఇచ్చి నిరువాదిక సమ్మెకు దిగారని అన్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చకుండా, కనీస వేతనం ఇవ్వకుండా, రిటైర్మెంట్ సమయంలో అంగన్వాడీ టీచర్లకు రూ.లక్ష, ఆయాలకు రూ.50వేలు ఇస్తామనడం సరికాదన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా సమ్మె విరమించేదే లేదన్నారు. వెంటనే అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించకుంటే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తోట దేవరాజు, తదితరులు ఉన్నారు.

సమగ్రశిక్ష ఒప్పంద ఉద్యోగుల వినూత్న నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ఆవరణలో 15 రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షలో భాగంగా శుక్రవారం ఒంటికాలిపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత చిత్రపటాలకు పూజలు చేసి తమను రెగ్యులరైజ్ చేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా జాక్ నాయకులు మాట్లాడుతూ విద్యాశాఖలో 18 ఏళ్లుగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం కరువైందని, ఇతర రాష్ట్రాల్లో లాగా ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు నిరసన దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, లక్ష్మీనారాయణ, కావ్యనాయిక, సుదర్శన్, సంపత్, ప్రసాద్, కుమార్, హరీష్, సతీష్, తిరుపతి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారతీయ మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



అఖిల భారతీయ మహిళా కాంగ్రెస్ 41వ ఆవిర్భావ దినోత్సవం జయ శంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి అధ్యక్షత వహించగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి హాజరై పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... చట్టసభల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లను కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, చిన్నారులపై రోజుకో చోట అత్యాచారాలు జరుగుతూనే ఉన్నా యన్నారు. మహిళలకు భద్రత కరువైందని ఆరోపించారు. రాణి రుద్రమదేవి చాకలి ఐలమ్మ సమ్మక సారలమ్మ స్ఫూర్తిని తీసుకొని మహిళలు ముందుకు సాగాలని అన్నారు. జిల్లాలోని మంథిని, భూపాలపల్లి నియోజకవర్గాల్లో దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గండ్ర సత్యనారాయణరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లామహిళ నాయకురాలు పింగిలి జ్యోతి,దండు లక్ష్మీ గూడూరి మమత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతే అరుణ, బల్గురి సరస్వతి, మండల అధ్యక్షురాలు బందెల సత్యమ్మ, కుంటి శ్యామల,వరుణ కుమారి, మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

పేదలే ప్రభుత్వ భూమికి హక్కుదారులు : సీపీఐ(ఎం)


నవతెలంగాణ-వాజేడు



పేదలే ప్రభుత్వ భూమికి హక్కు దారులని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. శుక్రవారం వాజేడు రెవెన్యూ సరిహద్దులోని ప్రభుత్వ భూమిలో ఐదు రోజులుగా సాగుతున్న గుడిసెల పోరాట కేంద్రాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ... పోలవరం ముంపు ఉంటుందని తమ పార్టీ ప్రభుత్వాలను హెచ్చరించిందని, అయినా ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయన్నారు. రానున్న కాలం లో గోదావరి ప్రాంతం అంత ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వాలు పోలవరం కోసం ప్రజలను వారి ప్రాణాలను పణంగాపెట్టి పరిపాలన సాగిస్తున్నాయని అన్నారు. వాజేడు మండలంలో ముంపు ప్రాంత ప్రజల సమస్యలపై, ఇంటి జాగా సమస్యలను పట్టించుకొని కారణంగానే ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 కేంద్రాలలో లక్షకు పైగా పేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్నారని అన్నారు. గుడిసెలు సాధించే వరకు పేదల పోరాటానికి అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి, గృహలక్ష్మి వర్తింప చేయలని డిమాండ్ చేశారు. ఈ పోరాటంలో 30గ్రామాల నుండి పేదలతోపాటు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు ఎండీ దావుద్, గ్యానం వాసు, గొంది రాజేష్, చిన్న, దేవయ్య కష్టబాబు, దామోదర్, సౌమ్య, సంతోష్, కుమారి, ముతయ్య చారీ, పూనెం కష్టబాబు, తదితరలు పాల్గొన్నారు.

ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి

నవతెలంగాణ - ములుగు



భారతదేశంలోనే తొలి ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని జిల్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పంచాయతీరాజ్‌శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న పంచాయతీ రాజ్ ఏఈ, సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌ను తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించినారు. జిల్లా జనరల్ సెక్రెటరీ ప్రశాంతరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో టిఈఏ జిల్లా అధ్యక్షులు గులగట్టు సంజీవ పాల్గొని మాట్లాడారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ప్రతి ఒక్క ఇంజినీరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, రమేష్ సదయ్య, పోశయ్య కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'పరిచయం లేని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి'

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పరిచయం లేని, గుర్తు తెలియని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే జయరాం రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మార్గదర్శిని హైస్కూల్ లో 'అపహరణకు గురి అయినా బాధితులు, సెక్స్ వ్యాపారానికి బలి అవుతున్న వారు' అనే అంశంపై న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. బాలలు బైక్ లు నడపొద్దని, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఎవరైనా సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్టు గమనిస్తే జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పంపించాలని, వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ విష్ణు వర్ధన్ రావు, స్కూల్ ప్రిన్సిపాల్ ఫిరోజ్, అధ్యాపకులు, విద్యార్థులు న్యాయసేవాధికార సంస్థ సిబ్బంధి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ -ములుగు

కన్నాయిగూడెం మండలం గుర్రేవుల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థుల విద్యకు దూరమవుతున్నారని, గుర్రేవుల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కన్నాయిగూడెం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ గణిత శాస్త్రం తెలుగు, సామాన్య శాస్త్రం ,ఇంగ్లీష్ బోధనకు ఉపాధ్యాయులు లేరని అన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు, తాగటానికి మంచి నీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కార్యదర్శి కావేరి భైరేష్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసన

నవతెలంగాణ -ములుగు

అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ములుగులో అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేపట్టిన విషయం విధితమే. శుక్రవారం 5వ రోజు గాంధీ విగ్రహం కు వినతిపత్రం ఇచ్చి వినూత్న నిరసన నిరసన తెలిపారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు పద్మారాణి, మోక్ష రాణి పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ హక్కులను కాలరాసేలా సమ్మె చేస్తున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ రేణుక, భాగ్య లక్ష్మి, విజయ, అనసూర్య, కల్పన, రాధిక, సన, మానస బాణమ్మ, స్వరూప, అలివేలు,సుజాత, రాంబాయ 50 మంది తదితరులు పాల్గొన్నారు.

తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రజలు తపాలా సేవలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పస్రా తపాలా కార్యాలయంలో హన్మకొండ ఏఎస్‌పి కే హరికృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. తపాలా శాఖ అందిస్తున్న సేవలను కొనియాడారు.మహిళా సన్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్, సుకన్య సమృద్ధి యోజన అకౌంట్, తదితర స్కీంల గురించి వివరించారు. పోస్ట్ ఆఫీస్ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ బి విజయనాయక్, సీహెచ్ రామ్మూర్తి, ఎస్పీఎం శ్రీనివాస్, ఎంఓఆర్ రాజేంద్రప్రసాద్, కే అశోక్, చంద్రకాంత్, బీపీలు, బీపీఎంలు, ఏబీపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

జాడి ముత్తయ్య మృతి బాధాకరం

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలోని నేతకానిగుడేంకు చెందిన జాడి ముత్తయ్య మృతి బాధాకరమని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు జాడి ముత్తయ్య పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముత్తయ్య కుటుంబ సభ్యులు జాడి వెంకన్న, సురేష్, రవికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సూరపునేని సాయికుమార్, మండల ప్రధాన లకావత్ నరసింహ నాయక్, సర్పంచ్ లావుడ్య స్వాతి వాఘా, ఉప సర్పంచ్ గందర్ల వెంకన్నా, గ్రామ అధ్యక్షుడు జెల్లేల కొమరయ్య, మాజీ ఎంపీటీసీ లాకవత్ చందూలాల్, మండల ఉపాధ్యక్షుడు చెల్పూరి రాజుకుమార్,రైతు సమన్వయ కమిటీ జాడి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ వెదురు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

జిల్లా మేదరి సంఘం నాయకులు రమేశ్, పృథ్వి

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



సెప్టెంబర్ 18 ప్రపంచ వెదురు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని మేదర (మహేంద్ర) సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గైని రమేష్, పెద్ది పృథ్వి పిలుపునిచ్చారు. శుక్రవారం జయశంకర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సెప్టెంబర్ 18 వినాయక చవితి సందర్భంగా జిల్లా కేంద్రంలో 20న నిర్వహిస్తామని, జిల్లా అధికారులతో పాటు, స్థానిక ఎమ్మెల్యే ను ఆహ్వానిస్తామని అన్నారు. మేదరులందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మండల నాయకులు గైని చంద్రశేఖర్, మసున సంపత్, కాటారం మండల నాయకులు పాడి రాజయ్య, రేపాల మోహన్, రాజేందర్, గణపురం మండల నాయకులు కూచనపల్లి శ్రీధర్, రామకష్ణ, మహిళా నాయకులు వలిపి రెడ్డి అరుణ, జయ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వారం ఫ్రైడే డ్రైడే పాటించాలి

వైద్యాధికారులు రణధీర్, పవణ్ కుమార్

నవతెలంగాణ- తాడ్వాయి



ప్రతి ఫ్రైడే- డ్రైడే పాటించి ఆరోగ్యంగా జీవించాలని తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రణధీర్, కొడిశల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పవన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం డెంగ్యూ, సీజనల్ వ్యాధుల నివారణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. కంటి కదలికలో నొప్పి , శరీరరంపై దద్దుర్లు, తలనొప్పి,తీవ్ర జ్వరం, కండరాలు, కీళ్ల నొప్పులు లక్షణాలుంటే సమీప ప్రభుత్వ ఆస్పత్రిలో సంప్రదించి వైద్యం పొందాలని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, పీహెచ్ఎన్ మెరిసి మని, సూపర్వైజర్లు సరస్వతి, సీతారాం, ఏఎన్ఎంలు సునీత, మంగ, మంజుల లక్ష్మి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సేవించినా.. అమ్మినా పీడీ యాక్ట్ నమోదు చేస్తాం : ఎస్సై అభినవ్

నవతెలంగాణ -కాటారం

గంజాయి సేవించినా, అమ్మినా పీడి యాక్ట్ కేసు నమోదు చేస్తామని కాటారం ఎస్సై అభినవ్ తెలిపారు. శుక్రవారం కాటారం మండలంలో గంజాయి సేవించే పాత వ్యక్తులను అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ చేశారు. గంజాయి అమ్మే పాత నేరస్తులపై, సేవించే వారిపై నిఘా పెంచుతున్నామని అన్నారు. గంజాయి సేవించినా, అమ్మకాలు చేపట్టినా సమచారం పోలీసులకు తెలియజేయాలన్నారు. ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

సర్పంచ్, గ్రామ కార్యదర్శికి అభినందన సన్మానం



నవతెలంగాణ-మహాదేవపూర్

సర్పంచ్ శ్రీపతిబాపు, గ్రామ కార్యదర్శి సమ్మయ్య జిల్లా గ్రామ పంచాయతీ అవార్డు దక్కించుకున్న విషయం విధితమే. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచా యతీ కార్యాలయ ఆవరణలో వారిని కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్, మాజీ ఎంపీపీ కలికోట దేవేందర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్,మాజీ కాళేశ్వరం దేవస్థాన చైర్మెన్ పోత వెంకట స్వామి, సీనియర్ నాయకులు ఆన్కారి ప్రభాకర్, కారేంగుల బాపురావు, జాడి గట్టయ్య, వేముల కిష్టయ్య, పెండ్యాల నరసింహమూర్తి, కడారి రమేష్, చిటికెసి శ్రీనివాస్, పోత రమేష్, చాగర్ల రాజు, దుర్గం పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ శ్రీపతిబాపుకు అభినందన సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

సర్పంచ్ శ్రీపతిబాపుకు జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు వచ్చిన విషయం విధితమే. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవ రణలో సగర (ఉప్పర)సంఘం ఆధ్వ ర్యంలో సర్పంచ్‌ను ఘనంగా సన్మా నించారు. మెజార్టీ ప్రజల ఆకాంక్ష ఫలితమే ఈ విజయమని, అందరూ సహకరిస్తేనే ఇదంతా సాధ్యమైందని సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం నేతలు పోలంపల్లి శ్రీనివాస్, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



హత్య కేసును చేదించిన పోలీసులు

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలం బయ్యారం గ్రామపంచాయతి పరిధి గుంటూరు పల్లి లో ఈనెల 10న నారాయణ సింగ్ అనే వ్యక్తిని హత్య చేసిన కేసును పోలీసులు చేదించారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాటారం సీఐ రంజిత్ రావు వివరాలు వెల్లడించారు. బయ్యారం గ్రామానికి చెందిన నారాయణ సింగ్ హత్యకు గురైన రోజు పసుల మొండయ్య, మృతుడు మద్యం సేవించారు. మద్యం మత్తులో ఉన్న నారాయణ సింగ్ నిద్రలోకి జారుకోగానే అతనిపై ఉన్న ఆభరణాలు దొంగిలించేందుకు రేకు కత్తితో దాడి చేయగా నారాయణసింగ్ మృతిచెందాడు. అతని శరీరంపై ఉన్న బంగారం గొలుసు, బ్రాస్ లైట్, ఉంగరాలను మొండయ్య తీసుకొని ఇంటికి వెళ్లాడు. హత్యకు ఉపయోగించిన కత్తి, రక్త మరకలు కలిగిన దుస్తులు మార్గమధ్యలో పొదల్లో పారేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు మొండయ్య ద్విచక్ర వాహనం హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తపు మరకలు ఉన్న వస్త్రాలను స్వాధీనం చేసుకుని మొండయ్యను అరెస్టు చేసినట్లు సిఐ రంజిత్ రావు తెలిపారు. కాటారం ఎస్సైలు అభినవ్, సురేష్, ప్రొబెషనరీ ఎస్సై ప్రసాద్ కానిస్టేబులు రమేష్ నాయక్, రాజేందర్, లక్ష్మీ రాజ్, బాల్ సింగ్, హరీష్, ప్రసాద్, హరిలతో క్లూస్ టీంను ఏర్పాటు చేసి హత్య కేసును చేదించినట్లు తెలిపారు.



11వ వేజ్ బోర్డు సాధనలో ఐఎన్టీయూసీది కీలకపాత్ర : జోగ బుచ్చయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

11వ వేజ్ బోర్డు సాధనలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కీలక భూమిక పోషించారని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య అన్నారు. శుక్రవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులు సాధించుకున్న 11వ వేజ్ బోర్డు 19 శాతానికి అగ్రిమెంట్ చేసుకున్న సందర్భంలో అలవెన్సులతో కలుపుకొని 25 శాతానికి పెంచిన ఘనత ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు దక్కుతుందని అన్నారు. అలాగే కార్మికులకు రావాల్సిన 23 నెలల బకాయిలు ఒకేసారి ఈనెల 21న ఇవ్వడానికి కృషి చేసింది జనక్ ప్రసాద్ అన్నారు. భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీ కె వేణుగోపాల్ యాదవ్, బండి శ్రీనివాస్, పొనగంటి కష్ణ, బండి వెంకటేష్, సజ్జనపు అశోక్, సి హెచ్. లక్ష్మీనారాయణ, సి హెచ్. రాజేష్ ,అక్కపాక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

17న సోనియాగాంధీ విజయ భేరి సభ

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుచన రవళి రెడ్డి

నవతెలంగాణ - ములుగు

ఈ నెల 17న తుక్కుగూడలో జరిగే సోనియా గాంధీ విజయ భేరి సభ విజయవంతం చేయాలనీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుచన రవళి రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ములుగు నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో కుచన రవళి రెడ్డి పాల్గొని మాట్లాడారు. విజయభేరి భారీ బహిరంగ సభకు ములుగు నియోజక వర్గం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొంపెల్లీ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, బైరెడ్డి బాగ్ వాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, ఎండీ అఫ్సర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

అధికారికంగా నిర్వహించాలి : బీజేపీ

నవతెలంగాణ- ములుగు

విమోచన దినాన్ని సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజ్మీల ప్రహ్లాద్‌తో కలిసి భాస్కర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. నీళ్ల, నిధులు, నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నాడని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి పాఠ్యపుస్తకాలలో చేర్చాలన్నారు. అమరవీరులకు స్తూపాలు ఏర్పాటు చేసి వాళ్లకు నివాళులు అర్పించాలని కోరారు. అమరుల త్యాగాల ఫలితంగా విమోచన దినోత్సవం ఏర్పడితే నేటికీ అధికారికంగా జరపలేని రాష్ట్ర ప్రభుత్వం గద్దె దిగాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ విమోచన దినోత్సవం ప్రభుత్వ లాంఛనాలతో అధికారికంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోకన్వీనర్ తక్కలపల్లి దేవేందర్ రావు, ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శిలు శీలమంతుల రవీంద్ర చారి, కర్ర సాంబశివరెడ్డి, శివగామి స్వప్న, మేడిశెట్టి ఓం రా, కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్, జిల్లా కార్యాలయ సహకార దర్శి చింతలపూడి కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల సూచనలు పాటించాలి : ఎస్సై

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈనెల 18న జరిగే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలు మండపం కమిటీలు పోలీసుల సలహాలు సూచనలు పాటించాలని పస్రా ఎస్ఐ ఎస్‌కె మస్తాన్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ చేయదలుచుకున్న వారు ఆన్లైన్ అప్లికేషన్ ఫారంలో వివరాలు నమోదు చేసి సంబంధిత ప్రతిని పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలన్నారు. ఫైర్, విద్యుత్ శాఖ నిబంధనలకు అనుగుణంగా మండపం ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాలలో దీపారాధన వల్ల అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాలలో రాత్రి పూట భద్రత కొరకు మండపానికి సంబంధించిన వారిని ఒకరిని విధిగా ఉంచుకోవాలన్నారు. ఉత్సవం నిర్వహించే అన్ని రోజులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, ఎదైనా సంఘటన జరిగితే ముందుగానే పోలీసులకు తెలపాలన్నారు.

ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టులపై ప్రత్యేక నిఘా



నవతెలంగాణ-గణపురం

రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టులపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని తెలంగాణ, ఛత్తీస్గడ్, మహారాష్ట్ర పోలీసు అధికారులు నిర్ణయించారు. శుక్రవారం మండలంలోని చెల్పూర్ జెన్కో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్ ఆధ్వర్యంలో మహారాష్ట్ర, ఛత్తీస్గడ్, తెలంగాణ పోలీసు ఉన్నతాధికారుల (గడ్చిరోలి, బీజాపూర్ తెలంగాణ వివిధ జిల్లాల పోలీసు అధికారులు) సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. మావోయిస్టుల కదలికలు, ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చించారు. మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చేరవేర్చుకుంటే మావోయిస్టులను కట్టడి సులభతరమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా డీఐజీ, రామగుండం సీపీ రెమో రాజేశ్వరి మూడు రాష్ట్రాల పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. త్వరలో రాష్ట్రం లో జరుగబోయే ఎన్నికల దృష్ట్యా రాష్ట్రాల సరిహద్దులో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాల రవాణా నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాల తో సరిహద్దులో వున్న సమస్యాత్మకమైన గ్రామల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్, ములుగు ఎస్పీ గౌస్ ఆలం, కొమురం భీం ఆసిఫాబాద్ ఎస్పీ కే సురేష్ కుమార్, వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ పి రవీందర్, మంచిర్యాల సుధీర్, సుధీర్ ఆర్ కేకెన్, ములుగు ఓఎస్డీ అశోక్ కుమార్, బీజాపూర్ జిల్లా పోలీసు ఉన్నతాధి కారులు, గడ్చిరోలి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, హుజురాబాద్ ఏసీపి జీవన్ రెడ్డి, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు ఏ రాములు, జి రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి : ఏఐటీయూసీ



నవతెలంగాణ- ములుగు

సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ సెంటర్‌లో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె శుక్రవారం 12వ రోజు కొనసాగింది. రవీందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందించాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఏఐటీయూసీ, సీపీఐ మద్దతు ఉంటుందని అన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి,పాడ్యా కుమార్ తదితరులు సమ్మెలో పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు





నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పలిమెల మండల కేంద్రం, పలిమెల గ్రామంలో సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వివిధ రకాల రుగ్మతలతో బాధపడుతున్న వారికి జ్వర పీడితుల రక్త నమూనాలు సేకరించి రాపిడ్ టెస్టులు చేసినట్టు వైద్యాధికారి డాక్టర్ రఘురాం తెలిపారు. అవసరమైన వారికి తగిన మందులను పంపిణీ చేశామని చెప్పారు. అలాగే గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి క్యాంపునకు తరలించి పరీక్షలు చేపించారు. అనంతరం నీటి నిల్వలు గుర్తించి పారబోయించారు. పరసరాల పరిశుభ్రత వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో 126 మందిని పరీక్షించినట్టు వైద్యాధికారి తెలిపారు. 35 మందికి జ్వర పీడితుల రక్త నమూనాలు సేకరించి మలేరియా పరీక్షలు. డెంగ్యూ పరీక్షలు చేశారు. హెల్త్ అసిస్టెంట్ సత్య నారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ చంద్ర మొహన్, పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండల లోని ఎడపల్లి గ్రామ పంచాయతీ లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 45 మందిని పరిక్షించి నలుగురురికి మలేరియా రాపిడ్ టెస్ట్లు చేసి రక్త నమూనాలు సేకరించారు. అనారోగ్య సమస్యలున్న వారికి మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ కుమ్మరి చిన్న మల్లయ్య హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య ఏఎన్ఎం హేమలత, వెంకటమ్మ ఆశ వర్కర్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

బీజేపీతో తాడోపేడో తేల్చుకుందాం.. : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈనెల 18 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వ బీజేపీతో తాడోపేడో తేల్చుకుందామని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన దీక్షలు శుక్రవారం కొనసాగాయి. ఎమ్మార్పీఎస్ నాయకులు గాజుల బిక్షపతి హాజరై దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 18నుండి 22వరకు జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే బీజేపీ నాయకులను గ్రామాలలో తిరగనీయబోమని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బట్టు విజయ్‌కుమార్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తే తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి అంతడుపుల సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సిలివేరి పవన్, సిలువేరి కార్తీక్ కళ్ళపెళ్లి కుమార్, ఎం వై ఎస్ జిల్లా నాయకులు మంద కిరణ్, భద్రన్న సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-మహాదేవపూర్

అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు చేపట్టిన అంగన్వాడి టీచర్ల సమ్మెకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఐదు రోజుల నుండి నిరసన కార్యక్రమం కొనసాగిస్తే రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచిన దాఖలాలు లేవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్పందించి అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం 26వేలు, ఆయాలకు రూ.10000 వేతనం ఇచ్చి తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ అధికార ప్రతినిధి మంథని రవితేజ, సీనియర్ నాయకులు నల్లబుగ ధర్మయ్య ఎంఎస్పీ పార్టీ మండల కన్వీనర్ తుడిచేర దుర్గయ్య నాయకులు మోతే సాంబయ్య, అంగన్‌వాడీ టీచర్ల జిల్లా అధ్యక్షురాలు సత్యవాణి, మండల నాయకురాలు సుజాత, నిర్మల పాల్గొన్నారు.

17న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- ములుగు

ఈనెల 17న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో 17న ఉదయం 9 గంటలకు జాతీయ జెండాను ముఖ్యఅతిథి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎంయస్ ప్రభాకర్ రావు ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

నేడు మహా అన్నదానం

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేడు మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి, శ్రీ వెంకటేశ్వర, దుర్గామాత ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మాచినేని రాధాకష్ణ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో రాధాకృష్ణ మాట్లాడారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న గద్దె సాయిదుర్గ లక్ష్మి, రామారావు దంపతులు వారి కుమార్తె సాయి శ్రావ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-మహాదేవపూర్

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలో అంగన్‌వాడీల నిరవధిక సమ్మె ఐదోవ రోజుకు చేరుకొంది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పని చేస్తున్నారని అన్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి అంగన్వాడీ వర్కర్ పేరును టీచర్స్‌గా మార్చారని, కానీ, టీచర్లతో సమానంగా వేతనాలు, ఇతర సౌకర్యాలు మాత్రం కల్పించకపోవడం దారుణమన్నారు. గత నెలలో రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ప్రయత్నించారని అన్నారు. స్వయంగా మంత్రే యూనియన్లతో చర్చలు జరిపినా అంగీకరించిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కుదించారని అన్నారు. ఎటువంటి షరతులు లేకుండా మినీ టీచర్స్ మెయిన్ టీచర్స్‌గా గుర్తిస్తామన్న హామీని విస్మరించారన్నారు. అనేక షరతులతో మినీలను మెయిన్ టీచర్స్‌గా గుర్తుస్తామని ఉత్తర్వులు విడుదల చేశారని అన్నారు. చర్చల్లో ఇచ్చిన హామీలకు దిక్కే లేకుండా పోయిందన్నారు. వేతనాలు పెంపుదల, పర్మినెంట్, ప్రమాద భీమా, జీతంలో సగం పెన్షన్ ఇవ్వడం వంటి సమస్యలపై దాట వేత ధోరణి తగదన్నారు. అంగన్ వాడి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.

మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల ఓదెలు

నవతెలంగాణ-చిట్యాల

మండల వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నేలల్లో ఓదెలు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ వర్షాకాల సీజన్లో గురుకులాల్లోని విద్యార్థులు జ్వరం సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు సంబంధిత మెడికల్ ఆఫీసర్ గత నెల రోజుల నుండి ఏ ఒక్క గురుకుల పాఠశాలను సందర్శించిన దాఖలు లేవని తెలిపారు విద్యార్థులకు వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, ప్రభుత్వ స్కూల్, కస్తూర్బా స్కూల్ పాఠశాలల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత మెడికల్ ఆఫీసర్ అందుబాటులో ఉండకపోవడం, ఫాగింగ్ లాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని ఊరట్టం గ్రామం లో చేర్ప సమ్మక్క ఇటీవల మృతిచెందింది. శుక్రవారం బాధిత కుటుంబీకులను ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, మండలం గౌరవ అధ్యక్షులు అనంతరెడ్డి, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు కోటే నర్సయ్య, సీనియర్ నాయకులు చేర్ప నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ -తాడ్వాయి

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ములుగు జిల్లా కాటాపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కాటాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఖలీల్ బేగ్(27) వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వచ్చిన కూలీ డబ్బులు మొత్తం మద్యానికి ఖర్చు చేయడంతో భార్య మందలించింది. ఈ క్రమంలో ఖలీల్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఖలీల్‌ను కుటుంబీకులు గుర్తించి స్థానికుల సహకారంతో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య అమ్రిన్, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

జెడ్పీ చైర్మెన్ పుట్ట మధు

నవతెలంగాణ -మహాముత్తారం

సీఎం రిలీఫ్ ఫండ్ బడుగు బలహీన వర్గాలకు వరం లాంటిదని జెడ్పీ చైర్మెన్ పుట్ట మధు అన్నారు. గురువారం మహా ముత్తారం మండలం స్తంభంపల్లి పీకే గ్రామానికి చెందిన బి రాజేందర్ తండ్రి రాజయ్య అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సహాయం కోసం పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్‌కు విన్నవించాడు. స్పందించిన ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1,00,000 విలువైన ఎల్వోసి మంజూరు చేయించారు. పుట్ట మధూకర్ వ్యక్తిగత సహాయకుడు నిమ్స్ హాస్పిటల్‌కు వెళ్లి ఎల్వోసి పత్రాన్ని అందజేశారు.

రూ.2.50 లక్షల ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన బాణాల లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.2.50లక్షల విలువ చేసే ఎల్ఓసీ పత్రాన్ని లక్ష్మి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. పెద్దపల్లి జెడ్పి చైర్మెన్ పుట్ట మధూకర్ చొరవతో ఎల్ఓసీ మంజూరు కావడం పట్ల లక్ష్మి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

దానా వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన సూర్యదేవర స్రవంతి, కార్తీక్ దంపతులు దానా బస్తాలను శుక్రవారం అందజేశారు. సూర్యదేవర కార్తీక్ జన్మదిన పురస్కరించుకొని గోశాలకు దానా బస్తాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గోశాలకు దాన బస్తాలను అందజేసిన స్రవంతి కార్తీక్ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



నిత్యావసర వస్తువులు పంపిణీ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని ఊరట్టం గ్రామ వరద బాధితులకు భువనగిరి కి చెందిన సమ్మక్క- సారాలమ్మ వెంచర్ వారు శుక్రవారం 105 కుటుంబాలకు, బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. సమ్మక్క సారాలమ్మ వెంచర్ మేనేజింగ్ డైరెక్టర్ సబితా రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సీతక్కను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు లో గ్రామంలో రామాలయం గుడి కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తాండల శ్రీను, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్, విజయన్న చేర్ప నేతాజీ, చేర్ప చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన మేదరి సంఘం నాయకులు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదర సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గైని రమేష్, పెద్ది పృథ్వీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి మాదిరి (మహేంద్ర) సంఘ కార్యాలయ నిర్మాణానికి జిల్లా కేంద్రంలో స్థలం, నిధులను కేటాయించాలని వినతి పత్రం అందించారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు సిరిగిరి మన్యం, అధ్యక్షుడు కోడిగంటి నరసింహులు, రాష్ట్ర యూత్ అధ్యక్షులు సిరివాటి రమేష్ పిలుపుమేరకు శుక్రవారం బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి తూర్పాటి రజనీకాంత్ భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీంద్ర భారత్‌లో సెప్టెంబర్ 18న జరిగే బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా కౌన్సిలర్ చల్ల రాములు, మోటం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ పొందిన రైతులు రెన్యూవల్ చేసుకోవాలి

జిల్లా వ్యవసాయాధికారి ఛత్రు నాయక్

నవతెలంగాణ-పెద్దవంగర

రుణమాఫీ పొందిన రైతులు వెంటనే బ్యాంకుల వద్దకు వెళ్లి రెన్యూవల్ చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి భూక్యా ఛత్రు నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులు, మనగ్రోమోర్ సెంటర్‌ను మండల వ్యవసాయాధికారి కుమార్ యాదవ్ తో కలిసి తనిఖీ చేశారు. అనంతరం వడ్డెకొత్తపల్లి గ్రామంలోని పత్తి పంటను పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష వరకు రుణాలు తీసుకున్న రైతులు అందరికీ విడతల వారీగా రుణం మాఫీ అవుతుందని తెలిపారు. రుణమాఫీ పొందిన రైతులు వెంటనే బ్యాంకును సంప్రదించాలన్నారు. యూరియా,ఎరువుల సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. ప్రస్తుత సీజన్‌కు సరిపడా యూరియా, ఎరువులు సరఫరా చేస్తామని తెలిపారు. తప్పనిసరిగా రైతులకు 'ఆధార్'తోనే యూరియా విక్రయించాలన్నారు.

మృత దేహానికి నివాళులర్పించిన మాజీ కేంద్ర మంత్రి

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల చెట్ల ముప్పారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కారుపోతుల నరేశ్ గౌడ్ తాత కారుపోతుల నారాయణ గౌడ్ శుక్రవారం రోజున మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ కేంద్ర మంత్రివర్యులు,తెలంగాణ కాంగ్రెస్ ఏఐసిసి వ్యవహారాల అమలు కమిటీ చైర్మన్ పోరిక బలరాం నాయక్ వారి పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, నెల్లికుదురు మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు గుజ్జునూరి బాబురావు,సూర్య నాయక్ ఎస్సీసెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్, తూళ్ళ ప్రణయ్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సతీష్, సోషల్ మీడియా అసెంబ్లీ కోఆర్డినేటర్ తవిశెట్టి రాకేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు కామినేని సురేష్, పిట్టల నరేష్, గాడిపెల్లి రాములు, వాసం వెంకటయ్య, రవి, గంగాధర్, వెంకన్న,రాజయ్య,హరికష్ణ,చంటి తదితరులు ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర

పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. మండలంలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1.43 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫ్లెక్సీలకు శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు.అనంతరం మాట్లాడుతూ మండలంలో ఎంపీడీవో కార్యాలయ నిర్మాణానికి రూ. 2.25 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉపాధి హామీ కూలీలకు 8500 లంచ్ బాక్సులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో దయాకర్ రావును గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనర్సింహా రెడ్డి, పాలకుర్తి యాదగిరి రావు, ముత్తినేని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, బానోత్ వెంకన్న, బంధు వెంకన్న, సలిదండి సుధాకర్, దుంపల సమ్మయ్య, సర్పంచ్లు చింతల భాస్కర్, కేతిరెడ్డి దీపిక, గాజుల శోభ, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, రెడ్డబోయిన గంగాధర్, నీలం సోమయ్య, ఆరుట్ల వెంకట్ రెడ్డి, మల్లికార్జున చారి, అనపురం రవి, పసులేటి వెంకటరామయ్య, కుందూరు వెంకన్న, రాసాల సమ్మయ్య, బానోత్ గోపాల్, కూతురు అనుదీప్, జాటోత్ హేమాని పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

గిరిజన సంక్షేమ శాఖ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం మహబూబాబాద్‌లో టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో గిరిజన సంక్షేమ శాఖ డిడికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఉపాధ్యాయుల, విద్యార్థుల మరియు పాఠశాలల సమస్యల పరిష్కారం కోరుతూ టి.పి.టి.ఎఫ్ చేపట్టిన 3 అంచల పోరాట కార్యక్రమంలో భాగంగా రెండవ దశలో కార్యక్రమంలో భాగంగా గిరిజన సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూలు విడుదల చేసి బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, ఉపాధ్యాయులకు కేటాయించిన హాస్టల్ అదనపు విధుల నుండి మినహాయించి వారిని బోధనలకు పరిమితం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వాపై అదనపు ఆర్థిక భారం పడనందున, సూపర్ న్యూమరరి పోస్టు అన్నిటిని రెగ్యులర్ పోస్టుగా మార్చి కన్వర్టెడ్ లేదా అప్డేటెడ్ పాఠశాలల సర్దుబాటు చేయాలన్నారు. రెగ్యులర్ పోస్టులలో అప్రెంటీస్ ఉపాధ్యాయులుగా నియమించబడిన వారిలో కొందరికి కోర్టు ఉత్తర్వుల ప్రకారం రెగ్యులర్ స్కేల్ ను వర్తింపజేసి, అదేవిధంగా కోర్టు ఉత్తర్వులు తెచ్చుకున్న మరికొందరికి రెగ్యులర్ గ్రేడ్‌ను వర్తింపజేసి ఉత్తర్వులను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బలాష్టి రమేష్,సైదుల్ పాషా, జిల్లా కార్యదర్శి కోమిరె ఉప్పలయ్య, మహబూబాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, గార్ల మండల బాధ్యులు బాలాజీ కేసముద్రం మండల బాధ్యులు బి.అంజయ్య పాల్గొన్నారు.

మునిగలవీడులో ఉచిత కంటి పరీక్ష శిబిరం : సర్పంచ్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మునిగలవీడు గ్రామంలో సర్పంచ్ నల్లాని నవీన్ రావు ఆధ్వర్యంలో మహబూబాబాద్ సిరి కంటి దవాఖాన డాక్టర్ దేవేందర్ నాయక్ సహకారంతో ఉచిత కంటి శుక్లా శత్రా చికిత్సా శిబిరాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ నల్లని నవీన్ రావు తెలిపారు. శుక్రవారం గ్రామంలో సుమారు 100 మంది గ్రామస్తులు ఈ శిబిరంలో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు నల్లాని ప్రవీణ్ రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ డివిజన్ ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని చిరునాగరం గ్రామానికి బీఆర్ఎస్ పార్టీ మహబూబాద్ డివిజన్ ఉపాధ్యక్షుడు అయినా బండారు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేతుల మీదుగా నిర్వహించినట్లు బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కేకులు కట్ చేశారు.

బీఎస్పీ మహిళ విభాగం జిల్లా కన్వీనర్‌గా పార్వతి రమేష్

నవతెలంగాణ-మరిపెడ

బీఎస్పీ మహిళ విభాగం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్‌గా మరిపెడ మండలంలోని వెంకట్ తండా గ్రామానికి చెందిన గుగులోత్ పార్వతి రమేష్ నాయక్‌ను నియమించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీని బలోపేతంకోసం చురుకుగా పనిచేస్తున్నందుకు జిల్లా మహిళ కన్వీనర్‌గా నియమించినట్లు తెలిపారు. ఈసందర్భంగా బీఎస్పీ మహిళ జిల్లా కన్వీనర్ గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో నాకు జిల్లా కన్వీనర్‌గా అవకాశం కల్పించిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నియమానికి సహాయ, సహకారాలు అందించిన రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, వివిధ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్‌గా బైరు అశోక్ గౌడ్

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన బైరు అశోక్ గౌడ్‌ను మహబూబాబాద్ జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్‌గా నియమిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ పది సంవత్సరాలుగా నెల్లికుదురు మండల పార్టీ అధ్యక్షునిగా సేవ చేసినందుకు సేవలను గుర్తించి నా నియామకానికి సహకరించిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్, ములుగు ఎమ్మెల్యే సీతక్క, పీసీసీ ఉపాధ్యక్షులు వేం నరేందర్ రెడ్డి, డిసిసి జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

వినాయక మండపాలకు అనుమతి తీసుకోవాలి : ఎస్సై

నవతెలంగాణ-నరసింహులపేట

మండలంలోని అన్ని గ్రామాల తండాలు ప్రజలు, వినాయక మండపాలు పెట్టే ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని ఎస్సై గంద్రాతి సతీష్ శుక్రవారం తెలిపారు. ఎవరైతే వినాయకుని విగ్రహాలు పెట్టాలని అనుకున్న వారు తప్పనిసరిగా పోలీస్ వారి పర్మిషన్‌తో పాటు విగ్రహం పెట్టే స్థలం యొక్క యజమానితో పర్మిషన్ పొంది, కరెంటు డిపార్ట్మెంట్ వారితో పర్మిషన్ పొందవలసి ఉంటుందని తెలిపారు.

సీఎంను కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ

నవతెలంగాణ-బయ్యారం

సీఎం కేసీఆర్‌ను శుక్రవారం ప్రగతి భవన్ లో ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ కలిసి నియోజకవర్గంలో నాన్ ట్రైబ్స్ గిరిజనేతురులకు 2000 కుటుంబాలకు గృహలక్ష్మి పథకం మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే హరిప్రియ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే అభ్యర్థనను అమలు చేయవలసిందిగా ఇల్లందు నియోజకవర్గ సంబంధించిన కలెక్టర్‌కు ఆదేశం ఇవ్వడం జరిగిందని, సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ-పెద్దవంగర

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని సీజీఆర్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు లీలా లక్ష్మారెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎర్త్ క్లబ్ ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని రాఘవి పుట్టినరోజును పురస్కరించుకొని పాఠశాలలో మొక్క నాటడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలన్నారు. వాతావరణ కాలుష్యంతో భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతో కీలకం అన్నారు. నేటి సమాజం వాతావరణ కాలుష్య నియంత్రణపై బాధ్యతలను విస్మరిస్తే భావితరాలు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. తినే ఆహారాన్ని వృథా చేయరాదని, ఆహార పదార్థాలను పండించడం వెనుక ఉన్న కర్షకుల కష్టాన్ని గుర్తించాలన్నారు. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని అన్నారు. భూగర్భ జలాలను పెంపొందించుకోవడానికి ప్రతి ఒక్కరి ఇండ్లలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ప్రియ, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు రాజలింగం, ఎర్త్ క్లబ్ గైడ్ శ్రీధర్, ఉపాధ్యాయులు అంజయ్య, యాకన్న, విజయ్ కుమార్, రంజిత్, శ్రీను పాల్గొన్నారు.

నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలి : ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్

నమోదు అయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి పకడ్బందీగా ఇంటరాగేషన్ రిపోర్ట్ తయారు చేసి కోర్టులో చార్జి వేయడం ద్వారా నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెంచేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ చంద్ర మోహన్ తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హల్‌లో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు.రాబోయే ఎన్నికల్లో పటిష్టంగా విధులు నిర్వహించాలని, అలాగే గణేష్ నవరాత్రి వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఎస్పీ అధికారులను సిబ్బందిని కోరారు. సమగ్ర విచారణ ద్వార నిందితులకు శిక్ష పడేవిధంగా చేసి బాధితులకు న్యాయం చేకూరేలా అధికారులు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నెల్లికుదుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోక్స్ కేసులో నిందితునికి 20 శిక్ష పడేలా చేసి వారి వంతు సహాయ సహకారాలు అందించిన పీపీ మహబూబాబాద్ చిలకామురి సత్యనారాయణని, అడిషనల్ పీపీ పద్మాకర్ రెడ్డి ప్రశంసా పత్రాలు అందించి ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు పీపి జిల్లా కోర్టు చిలకమురి సత్యనారాయణ అడిషనల్ పీపీ పద్మాకర్ రెడ్డి, అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వర బాబు, మహబూబాబాద్ డిఎస్పీ తీర్థాల సత్యనారాయణ, సీసీఎస్ డిఎస్పీ మోహన్ ఎస్‌బి సీఐ రమాకాంత్, సీఐ శ్రీనివాస్ , ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ నరేందర్, జిల్లా పరిధి సిఐలు అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, ఐటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయ భేరి సభను విజయ వంతం చేయండి : ఝాన్సీ

నవతెలంగాణ-తొర్రూరు

సెప్టెంబర్ 17న హైదరాబాద్ తుక్కుగూడలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయ బేరి సభను విజయ వంతం చేయాలని టిపిసిసి సభ్యురాలు, పాలకుర్తి నియోజక వర్గ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీరెడ్డి పాలకుర్తి నియోజక వర్గం ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ విజయ భేరి సభ కు పాలకుర్తి నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున పది వేల మంది కి పైగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం లో పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రైతు, ఎస్‌సి, ఎస్‌టి డిక్లరేషన్ విడుదల చేసిందని, అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయమని, సెప్టెంబర్ 17న విజయ భేరి సభతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖరావం పూరించబోతున్నది అని తెలిపారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో, పాలకుర్తి నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.

కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రజలకు నాణ్యమైన వైద్యం : ఎంపీపీ

నవతెలంగాణ-నర్సింహులపేట

కేసీఆర్ సారథ్యంలోనే తెలంగాణ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని నర్సింహులపేట మండల పరిషత్ అధ్యక్షురాలు టేకుల సుశీల, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైదం దేవేందర్ అన్నారు.నర్సింహులపేట మండల కేంద్రంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు,డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వైద్య విద్యలో కేసీఆర్ సారథ్యంలో నవశకం ఆరంభమైందని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో 9 వైద్య కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రత్యేక చొరవతోనే పలు మార్లు అసెంబ్లీలో మండల ప్రజలకు ఏర్పడే వైద్య సమస్యలను ప్రస్తావించి ప్రత్యేక చొరవతోనే మండల కేంద్రంలో సుమారు కోటి 42 లక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు అయిందని ఆమె తెలిపారు.అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు రెడ్యానాయక్ అని కొనియాడారు.ఈ సందర్భంగా మండల ప్రజల పక్షాన ఆమె కృతజ్ఞతలు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలో కొన్ని వేల కోట్ల రూపాయలు అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌కే దక్కిందన్నారు. రాబోయే రోజుల్లో డోర్నకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జండా ఎగడవేయడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు తోట సురేష్,పిఏసీఎస్ వైస్ చైర్మన్ బొబ్బ సంజీవరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, గ్రామ పార్టీలఅధ్యక్షులు,రైతు కోఆర్డినేటర్లు, యువజన సంఘాల నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ ధరావత్ బీమా నాయక్

నవతెలంగాణ-పెద్దవంగర

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని మోత్య తండా సర్పంచ్ ధరావత్ బీమా నాయక్, ఎంపీటీసీ సభ్యులు ఎర్ర సబిత వెంకన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శంకర్ తండాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెకొత్తపల్లి పల్లె దావఖాన వైద్యాధికారి రాజకుమార్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం బూబ, ఆశా కార్యకర్త జిట్టె పుష్ప పాల్గొన్నారు.

46వ డివిజన్‌లో అభివృద్ధి పనులు పరిశీలన



నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ పరిధిలోని మడికొండ ఎస్సీ బీసీ కాలనీలో కోటి రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం,అభివృద్ధి విషయంలో ఎక్కువ రాజీపడటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్ కుమార్, నాయకులు కొలిపాక కుమార్ బాబు, కృష్ణమూర్తి, పల్లపు కుమార్‌రాజ్, అబ్బాసాయిలు,రాజు, వెంకటస్వామి, దేవేందర్, రాజు, అయిలయ్య, మోహన్, రవి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏబి తండా గ్రామపంచాయతీ లో గ్రామ ఇన్చార్జి చీమల బిక్షపతి, ధర్మోజు దేవేంద్రాచారి ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న గృహలక్ష్మీ లబ్ధిదారులను ఎంపిక చేసి వారి ఆధ్వర్యంలో లిస్ట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలోతు గోపి ప్రమీల నాయక్, ఉప సర్పంచ్ శ్యామల వెంకటరామిరెడ్డి, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా వీరన్న నాయక్,మండల నాయకులు జాటోతూ భద్రు నాయక్, గుగులోత్ శివ నాయక్, మాలోత్ రవి,. బి మన్ షింగ్., కిషన్ నాయక్, ఎం. రమేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి కడియం పరామర్శ



నవతెలంగాణ-ధర్మసాగర్

మండల కేంద్రంలోని బొడ్డు ప్రేమ రాజ్ సతీమణి దయామని అకాల మరణం చెందగా శుక్రవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వారి గృహాన్ని సందర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి పిట్టల శ్రీలత సత్యనారాయణ, సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, ఎంపీటీసీలు బొడ్డు శోభ, కొలిపాక వనమాల, మాజీ జెడ్పిటిసి బొడ్డు వాసుదేవ్, ఉప సర్పంచ్ బొడ్డు అరుణ రవీందర్, బొడ్డు కుమార్, చాడ వెంకటరెడ్డి,శేఖర్, బొడ్డు ప్రభుదాస్, కొట్టి ప్రవీణ్ కుమార్, చెట్ల రమేష్, కొట్టే జలంధర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నూర్జహాన్ పల్లి పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ జరుపుల తిరుపతి తండ్రి లింగునాయక్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంతక్రియలలో పాల్గొన్నారు. ఆయన వెంట సర్పంచులు జరుపల మాజీ భాయి వెంకట్ రామ్ నాయక్, పోతు సుమలత రమణారెడ్డి, గజ్జల లావణ్య రాజు, ఎంపిటిసి అజ్మీర ఉమా రఘుసింగ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ సుమన్, నాయకులు కుమారస్వామి, కిషన్ రావు, కిష్టయ్య, పైడి, శ్రావణ్ పాల్గొన్నారు.

చింతలతండాలో పోషణ అభియాన్

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని చింతలతండా అంగన్వాడి కేంద్రంలో పోషణమాసం సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది పోషణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంచందర్, ఐసిడిఎస్ సూపెర్వైసర్ ఎంపిపిఎస్ హెచ్ఎం మహేశ్వర్, రమ,అంగన్వాడి ఇంస్ట్రక్టర్లు కవిత, రాజేశ్వరి,దీప ,స్వరూప, అనిత తదితరులు పాల్గొన్నారు..

మహిళా భవన నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలోని మహిళా భవన నిర్మాణ పనులను పరిశీలించిన స్థానిక ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ, దళితబంధు చైర్మన్ కష్ణమూర్తి ,మాజీ సర్పంచ్ శంకర్ పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరగా మహిళా భవనాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు .స్థానిక ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి చేతుల మీదుగా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

ప్రభుత్వ భూమికి హద్దులు నిర్వహించాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

సర్వేనెంబర్1010లో ప్రభుత్వభూమిని సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 1010 లోగల ప్రభుత్వ భూమి రెండు ఎకరాల 10 గుంటల భూమిని సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ, స్థానిక నిరుపేదల ఆధ్వర్యంలో తాశీల్దార్ సదానందంకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు మాట్లాడుతూ 1010 సర్వేనెంబర్ లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమ వుతున్నదని ఇప్పటికే ప్రభుత్వ భూములు చాలా కబ్జా కోరల్లో చిక్కుకున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు సర్వే నెంబర్ 1010లో గల భూమిని రక్షించి, ఇంటి స్థలాలు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సహనుకులంగా స్పందించి తప్పకుండా ఎందుకు సంబంధించిన ప్రభుత్వ భూమిని వారం రోజుల్లో సర్వే చేసి,హద్దులు నిర్ణయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు గోల్కొండ కుమార్, మహిళా సంఘం నాయకురాలు ఉమా టాగూర్, సడెం లావణ్య, రాణి ,భద్రమ్మ ఇల్లు లేని నిరుపేదలు పాల్గొన్నారు.

మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన బీజేపీ నేతలు

నవతెలంగాణ-ఆత్మకూర్

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని బీజేపీ నేతలు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆయనతో కలిసి గూడెప్పాడ్ నుండి పరకాల వరకు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ క్రాస్ రోడ్డు వరకు కేంద్ర మంత్రి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి రావడంతో మండల పార్టీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో 1000 మంది బీజేపీ నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఆయనతో కలిసి భారీ ర్యాలీల్లో బీజేపీ రాష్ట్ర నేతలు మోలుగురి ఆనందం, మం డల ప్రధాన కార్యదర్శి ఉప్పుగాళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు గట్టు వేణు గౌడ్,వంగాల బుచ్చిరెడ్డి,జిల్లా నాయకులు శ్రవణ్ కుమార్,కోరుకొప్పుల నాగరాజు,పోరెడ్డి ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ

ఏకశిల విద్యా సంస్థల చైర్మెన్ గౌరు తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

మట్టి వినాయక విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఏకశిల విద్యా సంస్థల చైర్మెన్ గౌరు తిరుపతిరెడ్డి అన్నారు. రెడ్డికాలనీ ఏకశిల కాన్సెప్ట్ స్కూల్‌లో మట్టి వినాయక విగ్రహాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే వినాయక చవితి ఉత్సవాలలో ప్రతి ఇంట్లో మట్టి వినాయక విగ్రహాలను పూజించేవిధంగా తల్లిదండ్రులను చైతన్యం చేయాలని విద్యార్థులకు సూచించారు. పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ఎంతో శ్రేష్ఠమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతగా ప్రజలను చైతన్యవంతం చేసి ప్లాస్టర్ ఆఫ్‌ప్యారీస్, రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాల వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను గురించి అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణాన్ని రక్షిద్దాం మట్టి గణపతులనే పూజిద్దాం అని నినాదాలు చేస్తూ కాలనీ ల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వప్నరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్,గోపాల్‌రెడ్డి, స్వామి, పవన్, హరినాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సుజాత విద్యానికేతన్‌లో....

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో ఆకుతోట శాంతారాంకర్ణ అధ్యక్షతన మట్టి వినాయక విగ్రహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి ఇంటింటికి పంపిణీ చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆకుతోట శాంతారాంకర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్, ఎర్రబెల్లికి చర్లపల్లి జైలు ఖాయం

పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులు ఫామ్‌హౌస్ నుండి చర్లపల్లి జైలుకు వెళ్లడం ఖాయమని పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య స్పష్టంచేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ఈనెల 16, 17 తేదీలో నిర్వహించే సమావేశం దేశ,రాష్ట్ర రాజకీయాలకు దిక్సూచిగా మారనుందని ఇక్కడి నుండే ఎన్నికల శంఖారావం పూరించబోతున్నా మన్నా రు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసపూరిత ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. రాజకీయాలు చేయాలి ప్రజలకోసం, ప్రజా సంక్షేమం కోసం, అభివద్ధి కోసం, ప్రజాస్వామ్యం కోసం, రాజ్యాంగం కోసం అన్నారు. 2014 నుండి రాజకీయ పార్టీలు రాజకీయంలాగా చేస్తూ బ్రిటిష్ వాళ్ళలాగా దోచుకోపోవడం, బెదిరించడం, ఆధిపత్యం చేయడంవంటి కోణంలో పరిపాలిస్తున్నాయన్నారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిందుకు ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై గళం విప్పేందుకే కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర చేపట్టారన్నారు. పేదరికం, నిరుద్యోగ రేటు తీవ్ర స్థాయికి చేరాయని, మెకిన్ ఇండియా, హర్‌ఘర్‌జల్, ఆత్మనిర్బర్, భారత్ లాంటి మోడీమాటలు నీటి మీద రాతలుగా మిగిలిపోయాయని విమర్శించారు.2014 నుండి కేసీఆర్ పెట్టిన పబ్లిక్ మీటింగ్లో తెలంగాణ కేసీఆర్ తీసుకొచ్చిన అని చెప్పిండా ? ఇద్దరు ఎంపిలతో తెలంగాణా వస్తుందా? ఒక ఓటు రెండు రాష్ట్రాలు అన్న బిజెపి తెలంగాణా రాష్ట్రం ఇవ్వలేక పోయింది. మరి నేను కోట్లాడి తెలంగాణా తీసుకు వచ్చిన అని ఎట్లా అంటున్నావు ? కేవలం రాజకీయ లబ్ది పొందడం కోసమే కేసీఆర్ ఆడుతున్న డ్రామా. రాబోయే రోజులలో కెసిఆర్ ఎర్రబెల్లి ఫామ్‌హౌస్ నుండి డైరెక్ట్ గా చర్లపల్లి జైలుకే పంపిస్తామని అన్నారు. రాజకీయ లబ్ది గురించే సెప్టెంబర్ 17న బిజెపి టిఆర్ఎస్ వాడుకుంటున్నాయని అన్నారు. అదేవిధంగా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎత్తిపోసిన నీళ్లను వథాగా గోదావరి లోకి వదిలాడు తప్ప ఒక ఎకరానికి కూడా నీళ్లు అందించలేదని, కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరు మీద వేల కోట్లు కేసీఆర్ దోచుకున్నాడన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు మీదైనా కేసీఆర్‌ను చర్చకు రమ్మన్నా పారిపోతున్నారు తప్ప చర్చకు రావడం లేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటే గూటికి చెందినవేనని కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ సమావేశాల దృష్టి మరల్చడానికే కవితకు ఈడి నోటీసులు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు సార్లు కవితకు ఈడి నోటీసులు పంపితే మరి ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణా ఆస్తులను దోచుకున్న కేసిఆర్, కేసిఆర్ కుటుంబాన్ని జైల్లో పెడతామని ఇది ప్రజాశిక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, ఈవీ.శ్రీనివాస్‌రావు, మాజీ కార్పోరేటర్ నసీం జాహన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, పల్లకొండ సతీష్, జిల్లా గుంటి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో భూ పోరాటాలు నిర్వహించాలి

నవతెలంగాణ-కాజీపేట

భూమికోసం భుక్తికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తిగా భూ పోరాటాలు నిర్వహించాలని సిపిఎం కాజీపేట మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య పిలుపునిచ్చారు. న్యూ శాంపేట కందుల బండ భూ పోరాట సెంటర్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవసభ పార్టీ మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం నిజాంరాజు అతని ప్రైవేట్ సైన్యం రజాకార్లకు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బానిసత్వం నుండి, ప్రజల మాన ప్రాణాలను రక్షించుటకు కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన ప్రపంచంలో మహత్తర పోరాటంగా నిలిచిన రైతాంగ సాయుధ పోరాట ఉద్యమాలకు ఊపిరి అని, ఆ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టునాయకులు కార్యకర్తలు ప్రాణాలు కోల్పోగా పది లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదన్నారు. అలాంటి మహత్తర పోరాటాన్ని నేడు ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులు చేసిన పోరాటంగా నేటి పాలకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.



చరిత్రను తెలుసుకొని అలాంటి తప్పుడు విధానాలను తిప్పి కొట్టాలని, భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రాణాలను పణంగా పెట్టి లక్షలాది ఎకరాలను పంచిన అమరవీరులను స్ఫూర్తిగా తీసుకొని కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు, ఈ సభలో పార్టీ మండల నాయకులు వసుకుల మల్లేశం, కొట్టి శివ, నగేష్, జస్వంత్, గణేష్, రవి, భాగ్యలక్ష్మి, కల్పన, శిరీష, సుజాత, ఉమా, విమల, లలిత, రేణుక, రజిత. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కొప్పులలో ఎల్ఐసి సోలార్ వెలుగులు



నవతెలంగాణ-శాయంపేట

భారతీయ జీవిత బీమా సంస్థ అందిస్తున్న పాలసీలతో కుటుంబానికి రక్షణే కాకుండా, గ్రామం నుండి అతిఎక్కువ పాలసీలు చేయడంతో బీమా గ్రామంగా గుర్తించబడి ఎల్ఐసి అందజేస్తున్న నిధులతో సోలార్ లైట్లు, ఇతర అభివృద్ధి పనులు చేస్తున్నారు. పరకాల ఎల్ఐసి బ్రాంచ్ పరిధిలోని మండలంలోని కొప్పుల గ్రామం 2014 నుండి 2022 వరకు బీమా గ్రామంగా 9 ఏళ్ల పాటు గుర్తింపు తెచ్చుకుంది. ఏజెంట్లు అక్కపల్లి రాజు, కర్ర సంపత్‌తో పాటు ఇతర ఏజెంట్లు గ్రామం నుండి ప్రతి ఏడాది 50 పాలసీలు, 10 లక్షల మొదటి ప్రీమియం సేకరించడంతో గ్రామానికి బీమా గ్రామ్ కింద ఎల్ఐసి లక్ష రూపాయలు నిధులు అందజేస్తుంది. ఈ నిధులతో సోలార్ లైట్లు, పాఠశాల ప్రధాన గేటు, సీసీ కెమెరాలు, జిపి పాలకవర్గ తీర్మానంతో ఏర్పాటు చేసుకున్నారు. ఎల్ఐసి అందిస్తున్న పాలసీలతో వ్యక్తిగత రక్షణతో పాటు, ఎక్కువ పాలసీలు చేయడం వల్ల గ్రామానికి సంస్థ నుండి అందించిన నిధులతో సోలార్ లైట్ల వెలుగులు జిగేలుమనిపిస్తున్నాయి. జోగంపల్లి-కొప్పుల గ్రామాల మధ్య నిర్మించిన చలివాగు బ్రిడ్జిపై సోలార్ లైట్లు ఏర్పాటు చేయడంతో రాత్రి వేళల్లో ప్రజలకు ఉపయోగకరంగా ఉందని స్థానిక సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి తెలిపారు. సంస్థనుండి అందించిన నిధులతో గ్రామంలోని ప్రధాన వీధులలోసోలార్ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరకాల ఎల్ఐసి బ్రాంచ్ పరిధిలో 14 బీమా గ్రామాలను ఎంపిక చేసి గ్రామ అభివద్ధికి నిధులు మంజూరు చేసినట్లు అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ అరుణ్ మిత్ర తెలిపారు.

బీమా గ్రామం ద్వారా గ్రామ అభివద్ధికి నిధులు కేటాయిస్తున్న భారతీయ జీవిత బీమా సంస్థకు ప్రజలు కతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

ముగిసిన బియాబాని దర్గా ఉత్సవాలు



నవతెలంగాణ-కాజీపేట

దర్గా కాజీపేట హజ్రత్ సయ్యద్ షా అబ్దుల్ బియాబాని దర్గాలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలు శుక్రవారం అర్ధరాత్రి వరకు కొనసాగి ముగిసాయి. దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా బధవారంతో కార్యక్రమాన్ని పురస్కరించుకుని భక్తులు కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి సమాధికి ప్రత్యేక పుల్ చాదర్ కప్పి దర్గా ఉత్సవాలు ముగిసినట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ఫకీర్ ల బందం తమదైన శైలిలో దాదాపు రెండు గంటలపాటు ఇనుప సూదులను నాలుక శరీరంపై గుచ్చుకొని ఒళ్ళు గగుర్పొడిచే విన్యాసాలు చేసి అందరిని మంత్రముగ్ధులను చేశారు. ముగింపులో జరిగిన ఖవ్వాలి దప్పులు వాయిద్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మూడు రోజులపాటు జరిగిన బియాబాని ఉత్సవాలకు కాజీపేట ఏసిపి డేవిడ్‌రాజ్ స్థానిక సీఐ సార్లరాజు ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీబందోబస్తు నిర్వహించారు. ఉత్సవాలు సాఫీగా సాగిపోవడంతో పోలీసులు హాయిగా ఊపిరి పీల్చుకున్నారు. గ్రీన్ స్టార్ యూత్ దర్గాజాగీర్ యూత్ అసోసియేషన్ ల సభ్యులు ఉత్సవాలు విజయవంతం కావడానికి తోడ్పాటులను అందించారు. ఉత్సవాలలో మొదటి రోజు చందనోత్సవంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డితో పాటుగా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. రెండవ రోజు వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరూరిరమేష్, నగరపోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, మూడవ రోజు బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,కొండేటి శ్రీధర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా మాట్లాడుతూ ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ నగర పోలీస్ కమిషనర్ మున్సిపాలిటీ కమిషనర్ హనుమకొండ ఆర్టీసీ డిపో డిఎం తదితర విభాగాల అధికారులకు కృతజ్ఞతలు తెలుపడం జరుగుతుందని, ప్రఖ్యాతిగాంచిన బియబాని దర్గాలో ప్రతి ఏటా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన నిర్వహించడం జరిగిందన్నారు. ఉత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరైనట్లు భక్తుల సౌకర్యార్థం అన్ని విధాల ఏర్పాట్లు చేశామన్నారు.

రైతులకు క్షేత్రస్థాయి అవగాహన సదస్సు

నవతెలంగాణ-సంగెం

పీవీ నరసింహారావు పశువైద్య విశ్వ విద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, మమునూరులో షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా గవిచర్ల గ్రామ షెడ్యూల్ రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో ట్రైకోడెర్మా జీవశిలీంద్రం పంపిణీ చేయడం జరిగింది. రైతులు ఈ జీవ శిలింద్రాన్ని ఉపయోగించుకొని రైతులు వివిధ పంటలలో ఆశించేటువంటి ఎండు తెగులు, వేరుకుళ్ళు తెగులు అరికట్టవచ్చని దీని వలన అదిక దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు డా సౌమ్యడా సాయికిరణ్,డా శశాంక్,రైతు సమన్వయ కర్తలు సురేష్, బిక్షపతి ఇతర రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ కీలకం

నవతెలంగాణ-నెక్కొండ

విద్యారంగంలో ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను పరిష్కారంలో ఏకైక పాత్ర పోషిస్తున్న పిఆర్టియు పాత్ర అనిర్వచనియమైనదని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నెక్కొండ మండల ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంను నెక్కొండ హై స్కూల్‌లో జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి ప్రారంభించారు. రవీందర్ రెడ్డి మాట్లా డుతూ పిఆర్టియు సంఘ పోరాటాల ఫలితంగా ఇప్పటి వరకు సాధ్యం కావనుకు న్న ఎన్నో ఉపాధ్యాయులకు మేలు చేసే జిఓలను తీసుకొచ్చిన ఘనత పిఆర్ టి యు కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ సింగ్, యాకూబ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, యుగేందర్, వేణు, రవీంద్ర నాథ్ , ఐలయ్య, బిక్షపతి, ప్రవీణ్, విజయ భాస్కర్, నెక్కొండ, రమణ, చారీ, సుధాకర్, నాగరాజు, యాకు పాల్గొన్నారు.

ఘనంగా మహిళ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్టే డిసౌజా, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావ్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ ఆధ్వర్యంలో 40వ మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంక సరళ సంపత్ యాదవ్ మహిళా కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సరళసంపత్‌యాదవ్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను చులకనగా చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మొదటిసారి మంత్రివర్గంలో ఒక్కమహిళ మంత్రికిస్థానం కలిపించలేదని, రెండవసారి మంత్రివర్గంలో స్థానం కల్పించినా వారిపాత్ర నామ మాత్రంగా వుంది వారికి ఎలాంటి అధికారం ఇవ్వకుండా కేసీఆర్, కేటీఆర్ కవిత ల దగ్గరే వుంచుకొని మహిళ మంత్రులు పేరుకు మంత్రులుగా వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాగపురి లలిత, జాకారపు లక్ష్మి జ్యోతిసుకన్య, పూలజ్యోతి, బొంత సుజాత, యామిని, ఎలిసా, కోమల, రజిత, మున్నీ సువర్ణ, కొమరమ్మ, సౌజన్య, రిషిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

గౌడ మేధావులు మౌనం వీడాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా / కాజీపేట

గీత కార్మికులకు గౌడ మేధావుల తోడ్పాటు అవసరమని, గౌడ మేధావుల మౌనం గీత కార్మికులకు శాపం కారాదని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కన్నతల్లి లాంటి వృత్తి ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రమాదపు అంచున ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతరించిపోతున్న వృత్తిని, గీతకార్మికుల సమస్యలను కలం పోటుతో నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. కల్లుకు, నీరాకు మంచి మార్కెట్ ఆదరణ వచ్చేలా చూడాలని, వృత్తి రక్షణకు చర్యలు తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుచ్చి గీతా కార్మిక కుటుంబాలలో వెలుగులు నింపాలని ఆయన కోరారు.

విజయభేరి సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 17న తుక్కుగూడ రంగారెడ్డి జిల్లా రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించనున్న కాంగ్రెస్ విజయ భేరి సభకు వర్ధన్నపేట నియోజకవర్గ నుండి పెద్దఎత్తున యూత్‌కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై సభను విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరు దిలీప్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రంగు రంజిత్‌గౌడ్, నరుకుడు రవీందర్, దేవరాజ్, నరేష్, నీరటి ప్రశాంత్, పంతంగి దేవేందర్, రాము, భూక్య సురేందర్, పిట్టల రంజిత్ పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాల తయారు వర్క్‌షాప్

నవతెలంగాణ-డెస్క్

సమాజ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలనే భక్తులు ఏర్పాటు చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకులు అరుణ, కుమారస్వా మి పర్యవేక్షణలో మట్టివిగ్రహాల తయారు వర్క్‌షాప్ నిర్వహించి ఎలా తయారు చేయాలో విద్యార్థులకు నేర్పించగా కళాశాలప్రిన్సిపల్ సంతోష్ కుమార్ పర్యవేక్షించి పరిశీలించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఓదేలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కేఆర్ నాగరాజును విమర్శించే స్థాయి లేదు

నవతెలంగాణ-పర్వతగిరి

కేఆర్ నాగరాజును విమర్శించే స్థాయి బీఆర్ఎస్ వారికి లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ ఘాటుగా విమర్శించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా నాయకుడు కేఆర్ నాగరాజును విమర్శించే స్థాయి మీది కాదు పదేళ్ల నుండి మిమ్మల్ని ప్రశ్నించే నాయకులు ఎవరు లేరు అనుకున్నారు కానీ రేవంత్ రెడ్డి సారథ్యంలో కేఆర్.నాగరాజు వర్ధన్నపేట పార్టీ నాయకునిగా వచ్చినప్పటి నుంచి ఎమ్మెల్యేకు వణుకు మొదలైందన్నారు. నాగరాజుకు వస్తున్న ప్రజాదరణ పొందుతున్న నాయకునిగా గ్రామాల్లో మండలాలు తిరుగుతా ఉంటే టిఆర్ఎస్ పార్టీ నాయకులకు చెమటలు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్‌రావు, కూసం రామచందర్, టి.సోమారం ఎంపీటీసీ సరోజిన, దారం పూర్ణ చందర్, సునీల్‌రావు, భాస్కర్ నాయక్, బొట్ల వెంకటేశ్వర్లు, పోకల శంకర్, రొల్లకల్ గ్రామ అధ్యక్షులు మంగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

62వ డివిజన్‌లో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట 62వ డివిజన్లోని బిజెపి చెందిన హనుమకొండ జిల్లా కన్వీనర్ హిరగాని హరి ప్రసాద్, మోర్చా అధ్యక్షులు ఎండి షమీన, డివిజన్ బిజెపి యూత్ అధ్యక్షులు మహేష్ పలువురు బిజెపి నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగ కాజీపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ జాగృతి ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 47 వ డివిజన్ కార్పొరేటర్ నర్సింగరావు, చుంచు కృష్ణ, కాటాపు రాజ్, 62వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్, నార్లగిరి రమేష్, మిట్టపల్లి రవీందర్, వేనిశెట్టి రఘు, ఎండి సోనీ, బెదరకోట రంజిత్, బసవ యాదగిరి, రామస్వామి, శంకరమూర్తి, సయ్యద్ సర్వర్, బండి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం సర్పంచ్ పర్వతగిరి రాజు

నవతెలంగాణ-ఆత్మకూర్

అనతి కాలంలోనే ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీని రాష్ట్రానికే ఆదర్శ మేజర్ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్ది మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పంచాయ తీరాజ్ డైరెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ఉత్తమ మొదటి అవార్డు అందుకొని యువతకు ఆదర్శంగా నిలిచారని మండల యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్ అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ పర్వతగిరి రాజును మండల యూత్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి బోకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లబోయిన శ్రీశైలం,కుక్కల రమేష్,కుక్కల మణికంఠ, సిద్దు, నమతాబాజి అభిలాష్, బూర సాయి, జాంగా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో శోభాయాత్ర



నవతెలంగాణ-కాశిబుగ్గ

చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75 సంవత్సరా లు పూర్తి చేసుకుని వజ్రోత్సవా లు జరుపుకుంటున్న సందర్భం గా శుక్రవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ నుండి శోభాయాత్ర నిర్వహించారు. మార్కెట్‌లోని హనుమాన్ దేవాలయం వద్ద పూజలు చేసిన అనంతరం శోభయాత్రను కాశిబుగ్గ, పోచమ్మ మైదాన్, జెపిఎన్ రోడ్, హెడ్ పోస్ట్ ఆఫీస్ మీదుగా చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం వరకు కొనసాగించారు. ఈసందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 1948వ సంవత్సరంలో వర్తక సంఘం పేరుతో తొలి అడుగువేసి వ్యాపారుల ఐక్యత, వ్యాపార నైతికత, సమాజ సేవ ధ్యేయాలతో, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీగా మార్చుకుని చేసిన సుదీర్ఘ ప్రయాణములో అస్థిత్వాన్ని కాపాడుకుంటూ 75 సంవత్సరాలు పూర్తిచేసుకొని వజ్రోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో తునికి రమేష్ బా బు, కంభంపాటి కుమారస్వామి, కటకం పెంటయ్య, దిడ్డి కుమారస్వామి, జేడీఎం ఇన్నారపు మల్లేశం, వరంగల్ ఎసిపి బోనాల కిషన్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి.రాహుల్‌లు పాల్గొన్నారు.